


అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
ఆదివారం 11 మే 2025 పేజీలు : 04


# వీర జవాన్‌కు దేశం సలాం చేస్తుంది

- మా రాష్ట్రంలో వలస కూలిగా జీవించారు - మా ప్రభుత్వం అండగా ఉంటుంది
- ముంబైలో వీర జవాన్ మురళి నాయక్ విగ్రహం ఏర్పాటు చేస్తాం
- మురళి కుటుంబ సభ్యులను ఫోన్ ద్వారా పరామర్శించిన మహారాష్ట్ర డిప్యూటీ సీఎం.




వీర సైనికుని కీ నివాళులు అర్పిస్తున్న మహారాష్ట్ర మంత్రి., మహారాష్ట్ర డిప్యూటీ సీఎంతో ఫోన్లో మాట్లాడుతున్న మురళీ తల్లిదండ్రులు



వీర జవాన్ తల్లిదండ్రులను ఓదారుస్తున్న మహారాష్ట్ర మంత్రి

**గోరంట్ల, మే 10:ప్రభాతవార్త**

ఇండియా పాకిస్తాన్ యుద్ధంలో వీరమరణం పొందిన మురళి నాయక్ కు దేశ ప్రజలు మొత్తం సలాం చేస్తున్నారని, వీరజవాన్ మురళి నాయక్ కు మహారాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని మహారాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రివర్యులు ఉదయ్‌సమత్ పేర్కొన్నారు. శనివారం గోరంట్ల మండలంలో ని కల్లి తండాలోని దేశం కోసం ప్రాణాలర్పిచ్చిన వీర జవాన్ అగ్నివీర్ మురళి నాయక్ గారి ఇంటిని సందర్శించి మురళి చిత్రపటానికి పూల మాల వేసి ఘననివాళి అర్పించారు. ఈ సందర్భంగా మురళి నాయక్ తల్లి తండ్రి శ్రీరామ్ నాయక్, జ్యోతి బాయి లనుపరామర్శించి ఓదార్చారు. మహారాష్ట్ర డిప్యూటీ సీఎం ఏకనాథ్‌సిందే చరవాణిద్వారా మురళినాయక్ తల్లీ,తండ్రి పరామర్శించి, మీ కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ మహారాష్ట్ర ప్రభుత్వం వారి కుటుంబానికి అండగా ఉంటుందని తెలిపారు, మహారాష్ట్రలో వారు నివసించిన ప్రదేశంలో విగ్రహం ఏర్పాటు చేయడం జరుగుతుందని హామీ ఇచ్చారు, మహారాష్ట్ర కు వలస వచ్చి వీర జవాన్ మురళి మురళి నాయక్ కుటుంబం నివాసం నివాసం ఉన్నదని తెలిపారు. వారి ఆత్మ శాంతి కలగాలని ప్రార్థించారు. మహారాష్ట్ర పట్టణంలో మంచి కూడలిలో వారి పేరు పైన కాంప్లెక్స్ పేరు పెట్టడం జరుగుతుందని తెలిపారు.

# ఆఖరి వీడ్కోలుకు అగ్రనేతలు రాక

- గోరంట్ల మండలంలోని కల్లి తండాకు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్, హోమ్ మంత్రి అనిత రాక
- సైనిక లాంచనాలతో మురళి నాయక్‌కు అంత్యక్రియలు





**గోరంట్ల మే 10 ప్రభాతవార్త**

పాకిస్తాన్ సైనికుల చేతిలో వీర మరణం పొందిన గోరంట్ల మండల వాసి మురళి నాయక్ అంత్యక్రియలకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్, రాష్ట్ర హోం మంత్రి అనిత, రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సతీష్ కుమార్ తదితర అగ్ర నేతలు హాజరుకానునట్లు అధికారులు తెలియజేశారు. శనివారం సాయంత్రం బెంగళూరు ఎయిర్ పోర్ట్ నుంచి మురళి నాయక్ పార్థివ దేహాన్ని గోరంట్ల వ ట్ట ణం లో ని గుమ్మయ్య గారి పల్లి క్రాస్ వద్దకు తీసుకొచ్చారు. అక్కడ నుంచి ప్రత్యేక వాహనంలో మురళి నాయక్ స్వగ్రామం వరకు ఊరేగింపు నిర్వహించారు. ఆదివారం మురళి నాయక్ స్వగ్రామం అయిన కల్లితాండాలో రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో సైనిక లాంటినాలతో అంత్యక్రియలు జరగనున్నాయి.

# జాతీయ రహదారి అంతా జేజేలు జోహార్లతో మురళికి నీరాజనం

- బెంగళూరు నుంచి మురళి స్వగ్రామం వరకు వెంట నడిచిన మంత్రి సవితమ్మ



జెండా పట్టుకుని పార్థివ దేహం ముందు నడుస్తున్న మంత్రి




పార్థివ దేహాన్ని మిలటరీ వాహనంలో తరలిస్తున్న దృశ్యం, ప్రత్యేక శవ పేటిక లో పార్థివ దేహం.

**గోరంట్ల/ చిలమత్తూరు, మే 10 ప్రభాతవార్త**

బెంగళూరు ఎయిర్ పోర్ట్ నుంచి మురళి నాయక్ స్వగ్రామమైన గోరంట్ల మండలంలోని కల్లితాండ వరకు అడుగడుగునా జనం జేజేల మధ్య జోహార్ల నినాదాలతో మురళి నాయక్ పార్తివదేహానికి జనం నీరాజనాలు పలికారు. కర్ణాటక సరిహద్దు ప్రాంతమైన టోల్గేట్ వద్ద మరియు కోడికొండ చెక్పోస్ట్ వద్ద నుంచి జాతీయ రహదారులో వేలాది మంది జనం పోగై జాతీయ జెండాలు చేతపుని మురళి అమర హై భారత మాతాకీ జై అంటూ జనం జేజేల మధ్య అధికారులు ప్రత్యేక వాహనంలో మురళి పార్తివదేహాన్ని స్వగ్రామానికి తరలించారు. అయితే మంత్రి సవితమ్మ బెంగళూరు ఎయిర్ పోర్టు నుంచి పార్టీ దేహం మెంటే నడుస్తూ జాతీయ జెండాను చేతవుని ముందుకు సాగారు. మురళి నాయక్ పార్థివ దేహాన్ని చూడటానికి అడుగడుగునా జనం ఎగ పడుతూ మీకు అండగా మేమున్నాం అనే సంకేతాలను పంపారు.

# పరిశ్రమలు ఏర్పాటు చేసి ప్రతి ఇంటి నుంచి ఒకరు ఉద్యోగి ఉండేలా చూస్తా- ఎమ్మెల్యే అమిలినేని

- మౌళిక సదుపాయలు కల్పించి ఇండస్ట్రీయల్ పార్కు అభివృద్ధి చేస్తాం..
- సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల ఏర్పాటు కోసమే ఎం ఎస్ ఎం ఈ ఇండస్ట్రియల్ పార్కు
- వీరమరణం పొందిన జవాన్ మురళి నాయక్ ఘన నివాళి అర్పించిన ఎమ్మెల్యే అమిలినేని.
- వీర జవాన్ కుటుంబానికి ఒక నెల వేతనం 1.75 లక్షలు అందజేత




ఇండస్ట్రియల్ పార్కుకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే సురేందర్ బాబు , సమావేశంలో ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే సురేంద్రబాబు



వీర జవాను మురళి నాయక్ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న దృశ్యం

**కళ్యాణదుర్గం, మే 10 ప్రభాతవార్త :**

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు రాష్ట్రంలో ప్రతి కుటుంబం నుంచి ఒకరు పారిశ్రామికవేత్తగా తయారు చేయాలన్న ఉద్దేశ్యంతో ఎమ్ఎస్ఎంఈ పార్కులు ఏర్పాటు చేస్తున్నారని, అందులో భాగంగా కళ్యాణదుర్గం మండలం తిమ్మసముద్రం వద్ద ఇండస్ట్రీయల్ పార్కు ఏర్పాటు చేస్తున్నామని, ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలు చిన్న, మధ్య తరహా పరిశ్రమలు నిర్మించుకోవాలని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు పేర్కొన్నారు. శనివారం కళ్యాణదుర్గం మండలం తిమ్మసముద్రం వద్ద ఏపీఐఐసీ భూముల్లో ఇండస్ట్రియల్ పార్కుకు ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు,టీడీపీ నాయకులు, పరిశ్రమల శాఖ అధికారులు, రెవెన్యూ అధికారులు భూమిపూజ చేసి శిలాపలకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన బహిరంగ సభలో ఎమ్మెల్యే అమిలినేని మాట్లాడుతూ సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల ఏర్పాటు కోసం ఇక్కడ భూముల్లో 50 ఎకరాల్లో చిన్న పరిశ్రమల కోసం కేటాయించారని, అందులో మౌళిక సదుపాయల కల్పన కోసం ఇప్పటికే రూ. 7 కోట్ల నిధులు మంజూరయ్యాయని, త్వరలోనే పనులు ప్రారంభిస్తారని తెలిపారు.. కళ్యాణదుర్గం ప్రాంతానికి రాష్ట్ర ప్రభుత్వం టమోటా, మామిడి ప్రాసెసింగ్ యూనిట్లు రూ. 20 కోట్లతో మంజూరయ్యాయని, చిన్న పరిశ్రమల ఏర్పాటులో మహిళలు ముందుండాలని, వారికి ఇక్కడ స్థలం కోసం సబ్సిడీ కూడా వస్తుందని, ఏ పరిశ్రమ ఏర్పాటు చేస్తున్నారో ముందుగా నిర్ణయించుకుని ముందుకు నడవలన్నారు. ఇప్పటికే ఆస్ట్రో బేస్ స్పేస్ డిఫెన్స్ అకాడమికి 25 ఎకరాలు కూడా కేటాయించారని వారు 35 కోట్లు వెచ్చించనున్నారని, ఇంకా మరెన్నో పరిశ్రమలు వస్తాయని తద్వారా ఇక్కడి రైతులకు, ఈ ప్రాంత ప్రజలకు ఉద్యోగ ఉపాధి అవకాశలు పెరుగుతాయని ఎమ్మెల్యే అమిలినేని అన్నారు. అనంతరం భారత పాక్ యుద్ధంలో వీరమరణం పొందిన మురళి నాయక్ చిత్రపటానికి నివాళులు అర్పించి తన ఒక నెల వేతనం రూ. 1,75లు అందజేస్తున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ సువాన సోని, ఆస్ట్రో బేస్ స్పేస్ ట్రైనింగ్ సెంటర్ డైరెక్టర్ దేవకుమార్, ఆర్డీఓ వసంత్ బాబు, సీనియర్ నాయకుడు మోరెపల్లి మల్లికార్జున, కర్లకుంట రామాంజనేయులు, మార్కెట్ యార్డు చైర్మన్ గోళ్ళ లక్ష్మీదేవి రమేష్, వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ వైపీ రమేష్, మండల పార్టీ అధ్యక్షులు గోళ్ళ వెంకటేషులు, శివన్న, టీఆర్‌తిప్పేస్వామి, పాలబండ్ల శ్రీరాములు, శర్మాస్, రాష్ట్ర రైతు కార్యదర్శి అమిలినేని లక్ష్మీనారాయణ, జడ్పిటీసీ ప్రభావతమ్మ, సింగిల్ విండో అధ్యక్షులు మల్లిపల్లి నారాయణ, మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ కోనంకి రాజశేఖర్, మార్కెట్ యార్డు డైరెక్టర్ కుబేర్ యాదవ్, మాజీ కురుబ కార్పొరేషన్ డైరెక్టర్ డీకే రామాంజనేయులు, మాజీ జడ్పిటీసీ కొల్లాపురప్ప, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ గౌని శ్రీనివాసులు రెడ్డి, దండా వెంకటేషులు, గాజుల శ్రీరాములు, గురుప్రసాద్, ప్రభాకర్ రెడ్డి, సర్పంచులు కుమార్, తిమ్మరాజు, సురేంద్ర, నగేష్ యాదవ్, కామక్కపల్లి నాగరాజు, చంద్రమోహన్, షామీర్, రామ్మోహన్ యాదవ్, తలారి సత్తి, ఊటంకి రామాంజనేయులు, రాము పాల్గొన్నారు..

# ఆర్టీటీ మాంచో ఫెర్రర్‌తో జిల్లా మంత్రులు కేశవ్, సత్యకుమార్ యాదవ్ భేటీ



ఆర్డిటి డైరెక్టర్‌తో జిల్లా మంత్రులు సమావేశమైన దృశ్యం

- ఆర్డీటీకి అన్నివిధాలా అండగా ఉంటాం అని మంత్రులు హామీ
- రాజకీయాలకు అతీతంగా ఆర్‌డీటీ సేవలు స్ఫూర్తిదాయకం
- ఎఫ్ సి ఆర్ ఎ అనుమతి కోసం అవసరమైన పత్రాలని కేంద్రానికి పంపాలని కోరాం
- రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడి



ఆడిటీ కార్యాలయంకు వెళుతున్న మంత్రులు

**అనంతపురం మే 10:(ప్రభాత వార్త బ్యూరో)**

పేదప్రజల కోసం సేవాకార్యక్రమాలు చేస్తున్న ఆర్డీటీ సంస్థకు అన్ని విధాలా అండగా ఉంటానని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు. మంత్రి సత్య కుమార్ యాదవ్ , మంత్రి పయ్యావుల కేశవ్ తో కలసి అనంతపురంలో ఆర్‌డీటీ డైరెక్టర్ మాంచో ఫెర్రర్ ని శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు కరువు ప్రభావిత ప్రాంతాల్లో ఆర్‌డీటీ సంస్థ గత కొన్నేళ్లుగా అందిస్తున్న సేవలపై విశదంగా చర్చించారు. కరువు, పేదరికం ప్రభావిత ప్రాంతాల్లో విద్య, ఆరోగ్యం, పారిశుద్ధం, మహిళల సాధికారత, ఇళ్ల నిర్మాణం వంటి అనేక రంగాల్లో ఆర్‌డీటీ చేస్తున్న సేవలు ప్రశంసనీయమని మంత్రి సత్య కుమార్ యాదవ్ ప్రశంసించారు. రాజకీయాలకు అతీతంగా ఈ సేవలు కొనసాగు తుండడం స్ఫూర్తిదాయకమని అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా మంత్రి సత్య కుమార్ యాదవ్ ఇటీవల కేంద్ర హోం మంత్రి అమిత్ షా కి రాసిన లేఖ విషయాన్ని గుర్తుచేశారు. ఆ లేఖలో ఎఫ్.సీ.ఆర్.ఏ రిజిస్ట్రేషన్ పునరుద్ధరణ కోసం ఆర్‌డీటీ సంస్థకు మద్దతుగా విజ్ఞప్తి చేసిన విషయాన్ని వివరించారు. ముఖ్యంగా ఆర్‌డీటీ సంస్థను "ప్రైయర్ అప్రూవల్ కేటగిరి" నుంచి తొలగించాల్సిన అవసరాన్ని కూడా ఆ లేఖలో పేర్కొన్నట్లు చెప్పారు. ఎఫ్‌సీఆర్‌ఏ అనుమతుల కొరకు అవసరమైన అన్ని పత్రాలను కేంద్ర ప్రభుత్వానికి త్వరితగతిన పంపించాలని మాంచో ఫెర్రర్ ని మంత్రులు కోరారు. ప్రజాసంక్షేమానికి ఉపయోగపడే పనులకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని మంత్రి సత్య కుమార్ గారు స్పష్టం చేశారు.

# దైవ దర్శనానికి వెళుతూ.. పరలోకాలకు...

- అదుపుతప్పి కార్ బోల్తా తండ్రి, కుమారుడి తో పాటు మరో వ్యక్తి మృతి



బోల్తా పడిన కారు



ప్రమాద స్థలంలో గుమికూడిన ప్రజలు

**బత్తలపల్లి, మే 10 ప్రభాతవార్త**

ఆనందంగా దైవ దర్శనానికి వెళుతున్న వారిలో అకస్మాత్తుగా ప్రమాదం జరిగి తండ్రి, కుమారుడి తో పాటు మరో వ్యక్తి మృతి చెందారు. బత్తలపల్లి గ్రామం ఔటర్ రింగ్ రోడ్ పై జంక్షన్ లో అనంతపురం వైపు నుండి కదిరి వైపు వెళుతున్న సెల్ఫ్ కారు అదుపు తప్పి బోల్తా పడింది. కారులో ప్రయాణిస్తున్న పదిమంది లో తండ్రి కుమారుడు మృతి చెందగా, ప్రశాంత్(30) పరిస్థితి విషమంగా ఉండడంతో అనంతపురం కు తరలించగా అక్కడ నుండి బెంగళూరుకు తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందినట్లు తెలిపారు. మరో ఏడు మందికి చిన్నచిన్న రక్త గాయాలయ్యాయి. పోలీసులు తెలిపిన వివరాల మేరకు కళ్యాణదుర్గం టౌన్ చెందిన గాజుల రామ్మోహన్ (సాఫ్ట్వేర్ ఉద్యోగి) తన కుటుంబ సభ్యులు, అతని స్నేహితులు రాజశేఖర్ రెడ్డి(45)వారి కుటుంబ సభ్యులు, ముకుందాపురం గ్రామానికి చెందిన ప్రశాంత్, అందరూ కలిసి కళ్యాణదుర్గం నుండి తిరుమల వెంకటేశ్వర స్వామి దైవదర్శనం కొరకు



మృతి చెందిన యస్మిత్ రెడ్డి



ప్రమాదంలో మృతి చెందిన రాజశేఖర్ రెడ్డి



మృతి చెందిన ప్రశాంత్ (ఫైల్ ఫోటో)

మిగతా 3లో...

# విద్యా సంవత్సరం ముగిసినా...అందని డైట్ బిల్లులు...!

- బడ్జెట్ వచ్చినా కూడా బిల్లులు మంజూరు చెయ్యని వైనం
- తెలిసినా పట్టించుకోని సంక్షేమశాఖల ఉన్నతాధికారులు
- లబోదిబోమంటున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ హాస్టల్స్ వార్డెన్లు
- మరో నెల రోజుల్లో ప్రారంభం కానున్న నూతన విద్యా సంవత్సరం



**అనంతపురం న్యూటౌన్, మే 10 ప్రభాతవార్త**

ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాల్లో చదువుతున్న విద్యార్థులకు డైట్ చార్జీలను చెల్లించడం లేదు. తాజాగా బడ్జెట్ వచ్చినా కూడా బిల్లులు మంజూరు చేయకుండా సంక్షేమశాఖల ఉన్నతాధికారుల నిర్లక్ష్యం చేస్తున్నారు.

అనంతపురం జిల్లాలో ఎస్సీ-51, ఎస్టీ-5, బీసీ-55 హాస్టల్స్‌లో 2024-25 విద్యాసంవత్సరంలో దాదాపు 13 వేల మంది విద్యార్థులు వసతి పొందుతూ చదువుకున్నారు. అందులో 3వ తరగతి నుంచి 4 వరకు రూ.1150, 5 నుంచి 10వ తరగతి వరకు రూ.1400, ఇంటర్ నుండి డిగ్రీ వరకు రూ.1600ల డైట్ చార్జీలను ప్రభుత్వం ప్రతి నెల చెల్లిస్తుంది. అయితే ముగిసిన విద్యా సంవవత్సరంలో ఎస్సీ హాస్టల్స్‌కు ఈ ఎడాది ఫిబ్రవరి, మార్చి, ఏప్రిల్ వరకు, ఎస్టీ హాస్టల్స్‌కు జనవరి నుండి ఏప్రిల్ వరకు, బీసీ పోస్ట్ మెట్రిక్ హాస్టల్స్‌కు గత ఆరు నెలలుగా, ప్రీ మెట్రిక్ హాస్టల్స్‌కు గత మూడు నెలలుగా డైట్ బిల్లులు చెల్లించలేదని పలువురు వార్డెన్లు వాపోతున్నారు. ప్రతి నెల సక్రమంగా డైట్ బిల్లులు చెల్లించాల్సిన బాధ్యత ఆయా శాఖల ఉన్నతాధికారులదే.గత కొన్ని నెలలుగా డైట్ బిల్లులు రాకపోవడంతో కొందరు వార్డెన్లు అప్పులు చేసి, మరి కొందరు తమ జీతంతో విద్యార్థులకు టిఫెన్-భోజనం పెట్టడం జరిగిందని వార్డెన్లు చెబుతున్నారు. విద్యా సంవత్సరం ముగిసింది. మరో నెల రోజులో (జూన్ 12) 2025-26 నూతన విద్యా సంవత్సరం ప్రారంభం కానుంది. తాజాగా డైట్‌కు సంబందించి బడ్జెట్ కూడా మంజూరు అయ్యింది. అయినా కూడా ఆయా సంక్షేమ శాఖల ఉన్నతాధికారులు బిల్లులు మంజూరు చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని, కనీసం ఇప్పటికైనా బకాయిపడ్డ డైట్ బిల్లులను వెంటనే చెల్లించాలని వార్డెన్లు కోరుతున్నారు. ఈ సమస్య ఒక్క అనంతపురం జిల్లాలోనే కాదు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో నెలకొంది. అయితే దీనిపై సంబంధిత ఉన్నతాధికారులు ఏ విధంగా స్పందిస్తారన్నది వేచి చూడాల్సిందే.

**బడ్జెట్ వచ్చింది: సోషల్ వెల్ఫేర్ డీడీ రాధిక**

జిల్లాలో 51 ఎస్సీ హాస్టల్స్‌కు ఫిబ్రవరి నుండి ఏప్రిల్ వరకు మూడు నెలలు డైట్ బిల్లులు పెండింగ్ ఉన్న మాట

మిగతా 3లో...

02ATP27_02ATP27.qxd 10-05-2025 PM 11:30 Page 1



# మానవత్వాన్ని చాటుకున్న కళ్యాణదుర్గం ఎమ్మెల్యే సురేంద్రబాబు

### వైసీపీ నాయకుడు కుందుర్పి జెడ్పిటిసి రాధాస్వామి చికిత్సల కోసం లక్ష రూపాయలు వితరణ



వైసిపి నాయకుని ప్రమాద చికిత్సల కోసం టిడిపి ఎమ్మెల్యే సురేంద్రబాబు ఆర్థిక సహాయం

**కళ్యాణదుర్గం, మే 10 ప్రభాతవార్త :**

ఎవరికి ఏ ఆపద వచ్చినా ఆదుకోవడా నికి కానున్నానని కళ్యాణదుర్గం ఎమ్మె ల్యే సురేంద్రబాబు కష్టాల్లో ఉన్న వారిని ఆదుకునే మానవతా వాదిగా గుర్తింపు ఉంది. ఇటీవల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి చెందిన కుందుర్పి జెడ్పిటిసి రాధాస్వామి రోడ్డు ప్రమాదములో తీవ్రంగా గాయపడ్డా రు. మెరుగైన చికిత్సల కోసం బెంగళూరులోని మణిపాల్ ఆస్పత్రిలో చికిత్సలు పొందుతున్నారు. ఈ విషయాన్ని తెలుసుకున్న కళ్యాణదుర్గం ఎమ్మెల్యే పార్టీలను చూడకుండా రాజకీయాలలో జడ్పిటిసి గా ఉన్న వైసీపీ నాయకుడు రాధాస్వామికి తనవంతు ఆర్థిక సహాయంగా లక్ష రూపాయలను ప్రకటించి మానవత్వాన్ని చాటుకున్నారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు కుందుర్పి మండల కన్వీనర్ ధనుంజయ ఆధ్వర్యంలో మండల నాయకులు మాజీసర్పంచ్ రాఘవేంద్రబాబు, చిత్రలింగప్ప, చిన్న రాయప్ప,హనుమంత రాయుడు తిప్పేస్వామి తదితరులు బెంగళూరులోని మణిపాల్ ఆసుపత్రికి వెళ్లి రాధాస్వామి కుమారుడు సోమనాథ్ కు లక్ష రూపాయల నగదును అందజేశారు. పార్టీలను చూడకుండా కష్టాల్లో ఉన్న ఎవరైనా ఆదుకోవాలని మానవత్వం మూర్తీభవించిన ఎమ్మెల్యే సురేంద్రబాబును నియోజకవర్గ ప్రజలు ప్రశంసించారు.

# అమరవీరుడు మురళి నాయక్‌కు ఘన నివాళి

### లేపాక్షిలో కొవ్వొత్తులతో ర్యాలీ




ర్యాలీ లో పాల్గొన్న లేపాక్షి పౌరులు

**లేపాక్షి, మే 10 ప్రభాతవార్త:**

మండల కేంద్రమైన లేపాక్షిలో ఇటీవల భారత్‌పాక్ సరిహద్దులో జరిగిన పోరాటంలో వీరమరణం పొందిన గోరంట్ల మండలం కల్లి తాండా కు చెందిన మురళి నాయక్‌కు లేపాక్షి ప్రజలు ఘనంగా నివాళులర్పించారు. స్థానిక నంది విగ్రహం నుండి బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించరు"మురళి నాయక్ అమర్ రహే" అంటూ నినాదాలు చేశారు. దేశం కోసం ఆయన చేసిన త్యాగాన్ని కొనియాడారు. ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షుడు నరసింహమూర్తి, జనసేన మండల అధ్యక్షుడు బాలాజీ లో మాట్లాడుతూ మురళి నాయక్ దేశభక్తిని, ధైర్యసాహసాలను కొనియాడారు. ఆయన మరణం దేశానికి తీరని లోటని అన్నారు. ఆయన కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, ఈ కష్ట సమయంలో వారికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు.లేపాక్షి పట్టణంలో ఇంత పెద్ద సంఖ్యలో ప్రజలు తరలివచ్చి శాంతి ర్యాలీ నిర్వహించడం మురళి నాయక్ పట్ల వారికి ఉన్న గౌరవాన్ని, ప్రేమను తెలియజేస్తుంది. అమరవీరుడి ఆత్మకు శాంతి కలగాలని ప్రతి ఒక్కరూ ముక్తకంఠంతో ప్రార్థించారు.

# చికిత్సల కోసం ఆర్థిక సహాయం అందిస్తున్న పెసరపల్లి కృష్ణమూర్తి

### కుందుర్పి జెడ్పిటిసి రాధాస్వామి చికిత్సల కోసం లక్ష రూపాయల వితరణ

**కళ్యాణదుర్గం, మే 10 ప్రభాతవార్త :**



రోడ్డు ప్రమాదంలో గాయపడిన కుందుర్పి జడ్పిటిసి రాధాస్వామి

కుందుర్పి మండల పరిధిలో రోడ్డు ప్రమాదానికి గురై తీవ్రంగా గాయపడిన కుందుర్పి జడ్పిటిసి రాధా స్వామి చికిత్సల కోసం కుందుర్పి మండలం బెస్తరపల్లి గ్రామానికి చెందిన పారిశ్రామి కవేత్త వైకాపా నాయకుడు బెస్తరపల్లి కృష్ణమూర్తి లక్ష రూపాయలను అందజేశారు. రోడ్డు ప్రమాదంలో గాయపడిన రాధాస్వామి బెంగళూరులోని మణిపాల్ ఆసుపత్రిలో చికిత్సల పొందుతున్న విషయాన్ని తెలుసుకొని తనవంతుగా ఆదుకోవాలని ఆర్థిక సహాయం చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సెట్టూరు జడ్పిటిసి మంజునాథ్, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

# ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమంలో పాల్గొన్న వైద్యాధికారి డాక్టర్ రాజేశ్ కుమార్

**బ్రహ్మ సముద్రం మే 10 ప్రభాతవార్త**



ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమ దృశ్యం

మండల పరిధిలోని ఎరడికెర గ్రామంలో వైద్యాధికారి డాక్టర్ రాజేష్ కుమార్ ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమంలో భాగంగా మంచానికి పరిమితమైన రోగుల గృహాలను సందర్శించి వైద్య సహాయం అందజేశారు. సంచార వైద్య శిబిరం దగ్గరకు రాలేని వారి కోసం ఇంటి వద్దకే వెళ్ళి బీపీ, షుగర్, రక్త పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. అదే విధంగా ఎండాకాలంలో వడదెబ్బ తగలకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి ప్రజలతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ వ్యక్తిగత పరిశుభ్రత ముఖ్యమని వేసవికాలం కాబట్టి వీలైనంతవరకు ఉదయం 11 గంటలు సాయంత్రం 5 గంటల మధ్యలో ఎండలో బయట తిరగరాదని ఒకవేళ అత్యవసర పరిస్థితిలో వెళ్ళాల్సి వస్తే తలకు టోపీ గానీ, తువ్వాలు గానీ వేసుకుని వెళ్ళాలని, మంచినీరు ఎక్కువగా త్రాగాలని, కూల్ డ్రింక్స్, మద్యం, టీ, కాఫీలు లాంటివి సేవించరాదని సూచించారు. అనంతరం ఎఎన్ఎమ్ కవిత రాసిన ఆర్ సీ హెచ్ రికార్డులు పరిశీలించారు. అలాగే ఎన్‌సీడీ సర్వే ఎంతవరకు వచ్చిందని అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు స్రవంతి, యశోద, తిప్పమ్మ పాల్గొన్నారు.

# దేశం కోసం పూజలు



పూజల నిర్వహిస్తున్న బిజెపి నాయకులు

**హిందూపురం టౌన్ మే 10 ప్రభాతవార్త**

భారతదేశ పాకిస్తాన్ల మధ్య జరుగుతున్న యుద్ధంలో దేశం సురక్షితంగా ఉండాలని ముఖ్యంగా ఆర్మీ భద్రత దళాలు సురక్షితంగా ఉండాలని శనివారం హిందూపురం మున్సిపాలిటీ 11వ వార్డు కౌన్సిలర్, బిజెపి పట్టణ అధ్యక్షురాలు అంజలి రమేష్ రెడ్డి ఆధ్వర్యంలో సూపరు ఆంజనేయ స్వామి ఆలయంలో పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రమేష్ రెడ్డి మాట్లాడుతూ ఆపరేషన్ సింధూర్ విజయవంతంగా పూర్తి చేసి దాదాపు 100 మంది పైన ఉగ్రవాదులను హతమార్చడం జరిగిందని ఇది దేశం గర్వించదగ్గ విషయమని పాకిస్తాన్ దేశానికి భారత సైన్యం తగ్గిన రీతిలో బుద్ధి చెప్పిందని అన్నారు. అదేవిధంగా యుద్ధంలో వీరమరణం పొందిన మురళి నాయక్ ఆత్మశాంతి కలగాలని పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో రమణమూర్తి, మేడికుర్తి హరి, బిజెపి నాయకులు కార్యకర్తలు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీ నృసింహ కళ్యాణం

**హిందూపురం మే 10 ప్రభాతవార్త**



స్వామి వార్ల కు హారతి దృశ్యం



హాజరైన భక్తులు

నరసింహ స్వామి జయంతి సందర్భంగా శనివారం పట్టణంలోని నింకంపల్లిలో ఉన్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ఘనంగా వేడుకలు జరిగాయి. దశాబ్దాలుగా భక్తులచే పూజలు అందుకుంటున్న విశిష్టమైన ఈ ఆలయంలో విశేష పూజలు జరిగాయి. విశేష అభిషేకాలు, అలంకరణలు తర్వాత శ్రీ లక్ష్మీనరసింహస్వామి కళ్యాణ వేడుకలు వైభవంగా జరిగాయి. వేడుకలను తిలకించేందుకు భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు.

# పాముల సయ్యాటతో భయాందోళనలో ప్రజలు

**ఉరవకొండ, మే 10 ప్రభాతవార్త**



పాముల సయ్యాట దృశ్యం

పాముల సయ్యాటతో ప్రజలు భయాందోళనకు గురయ్యారు. పట్టణంలోని ఇందిరానగర్ సమీపంలోగల పాడుబడిన పోలీస్ క్వార్టర్స్ ముళ్ళ పొదల వద్ద శనివారం ఉదయం నాగుపాము జర్రిపోతు సయ్యాటలాడిన దృశ్యాలు స్థానికులను తీవ్రభయాందోళన గురిచేశాయి. దాదాపు గంటపాటు రెండు పాములు పెనవేసుకుని గడపడం కనిపించింది. పదుల సంవత్సరాలుగా పోలీస్ క్వార్టర్స్



పాడుబడిన పోలీస్ క్వార్టర్స్ వద్ద ముళ్ళ పొదలు పేరుకుపోయిన దృశ్యం

శిథిలం ఐపోయినా ఎవరూ పట్టించుకోకపోవడంతో చుట్టూ పిచ్చి మొక్కలు, ముళ్లపొదలు పెరిగిపోవడంతో పోలీసు క్వార్టర్స్ ప్రాంతం విష కీటకాలకు ఆవాసంగా మారిందని స్థానికులు వాపోతున్నారు. నిత్యం పాములు, తేళ్లు, విష కీటకాలు సంచరిస్తున్నాయని కొన్ని సందర్భాల్లో అవి సమీపంలోని ఇళ్లల్లోకి కూడా వస్తున్నాయని అంటున్నారు. ఎప్పుడు ఏ ప్రమాదం ముంచుకొస్తుందోనని భయాందోళనకు గురవుతున్నారు. పోలీస్ అధికారులు ఇప్పటికైనా స్పందించి పోలీస్ క్వార్టర్స్ వద్ద పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని తొలగించడానికి చర్యలు చేపట్టాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

# గుత్తి లో ఘనంగా కామ్రేడ్ రాము వర్ధంతి

**గుత్తి, మే 10 ప్రభాతవార్త**

గుత్తి పట్టణంలో శనివారం సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ఆ పార్టీ కార్యదర్శి దివంగత రాము యాదవ్ 4వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు సమర్పించి నివాళుల ర్పించారు. అనంతరం మండల కార్యదర్శి రామదాసు, నియోజకవర్గ కార్యదర్శి వీరభద్ర స్వామి, సూర్య నారాయణ రెడ్డి, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు అంజన్న ప్రసాద్, విలేకరి మస్తాన్ తదితరులు మాట్లాడుతూ సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో పేదల కోసం ఆయన చేసిన భూ పోరాటాలు చాలా గొప్ప వన్నారు. ఆయన చేసిన పోరాటాల గురించి వక్తలు వివరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రమేష్, నజీర్, వెంకట రాముడు, సిపిఎం నాయకులు షఫీ, డేనియల్, తదితరులు పాల్గొన్నారు.



మండల కార్యదర్శి మాట్లాడుతున్న దృశ్యం

# ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పినవన్నీ అబద్దాలే..!

- హంద్రీనీవా అభివృద్ధికి తెలుగుదేశం పాలనలో చేసింది శూన్యం - ఎకరాకు రూ.60వేలు కౌలు వస్తోందని అబద్దాలు చెప్పించారు
- రూ.60వేలు ఇస్తే రైతులను ఒప్పించి భూములన్నీ కౌలుకు ఇప్పిస్తా - ఎమ్మెల్సీ, రాష్ట్ర శాసన మండలి ప్రివిలేజ్ కమిటీ ఛైర్మెన్ వై.శివరామిరెడ్డి

**ఉరవకొండ, మే 10 ప్రభాతవార్త**

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఛాయాపురం పర్యటనలో చెప్పినవన్నీ అబద్దాలేనని ఎమ్మెల్సీ, శాసన మండలి ప్రివిలేజ్ కమిటీ ఛైర్మెన్ వై.శివరామిరెడ్డి విమర్శించారు. శనివారం ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. దివంగత వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక 40 టీఎంసీల సామర్థ్యంతో హంద్రీనీవా పనులు జరిగాయన్నారు. ఆనాటి సీయం కిరణ్‌కుమార్‌రెడ్డి మొదటి దశ పనులను పూర్తిచేసి నీటిని ఇవ్వగలిగారన్నారు. కానీ ఛాయాపురం ప్రజావేదిక సభలో తెలుగుదేశం హయాంలో పనులు జరిగాయని సీఎం అసత్యాలు వల్లించారన్నారు. ఏమైనా మైనర్ రిపేరీలు ఉంటే చేసి ఉంటారేమోగాని మొత్తం తాగునీరు, సాగునీరుకు సంబంధించిన అభివృద్ధి అంతా తమ హయాంలోనే జరిగిందని తమ హయాంలోనే జరిగిందని చెప్పుకోవడం సబబు కాదన్నారు. అనంతపురం జిల్లాకు, ముఖ్యంగా ఉరవకొండ నియోజకవర్గంలో తాగునీటి అభివృద్ధి పనులు దివంగత సీయం వై.ఎస్.ఆర్ హయాంలో జరిగాయని గుర్తుచేశారు. ప్రస్తుతం నీటి అవసరాలు పెరిగిపోయాయని ముఖ్యంగా అనంతపురం జిల్లాకు 10 టీఎంసీలకుపైగా తాగునీటికి కేటాయించాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. భవిష్యత్తులో 15 టీఎంసీలు దాకా తాగునీటికే కేటాయించాల్సి ఉంటుందని అంచనాలు ఉన్నాయన్నారు. ప్రస్తుతం తుంగభద్ర, హంద్రీనీవా రెండూ కలుపుకున్నా 35 టీఎంసీలకు మించి నీరు రావడంలేదన్నారు. వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక హంద్రీనీవా సామర్థ్యాన్ని 6,300 క్యూసెక్కులకు పెంచాలని నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. టెండర్లు కూడా జరిగాయని అయితే పనులు ప్రారంభం కాలేదన్నారు. హం ద్రీనీవా ద్వారా 40 టీఎంసీలు కాకుండా 70 నసుంచి 80 టీఎంసీల వరకు తీసుకురావాలంటే తప్పకుండా కాలువను వెడల్పు చేయాల్సిందేనన్నారు. మొదటి ఫేజ్‌లో 3,850 క్యూసెక్కులకు కాలువ వెడల్పు చేస్తాం, రెండవ ఫేజ్‌లో కాలువకు లైనింగ్ చేస్తామంటే ఈ ప్రాంతానికి తీవ్ర నష్టం జరుగుతుందన్నారు. భవిష్యత్తులో రాయలసీమ జిల్లాలకు నీరు ఎక్కువగా రావాలంటే హంద్రీనీవాను వెడల్పు చేయాలని ఫస్ట్ ఫేజ్‌లో 3,850 క్యూసెక్కులు కాకుండా 10,000 క్యూసెక్కులకు వెడల్పు చేయాలని ఎమ్మెల్సీ కోరారు. ఇప్పుడు లైనింగ్‌కు వెచ్చిస్తున్న నిధులతోనే కాలువను ఆ సామర్థ్యానికి వెడల్పు చేయవచ్చన్నారు. ప్రస్తుతం హంద్రీనీవా నుంచి వస్తున్న నీటిని కూడా సక్రమంగా వినియోగించుకోలేకపోతున్నామన్నారు. డిస్ట్రిబ్యూటరీలు పూర్తిచేసి ఆయకట్టును స్థిరీకరించాలన్నారు. అనంతపురం జిల్లాలో జీడిపల్లి రిజర్వాయర్‌లో నీటి నిలువ సామర్థ్యం ప్రస్తుతం నిలువకు అదనంగా మరో 4.0 టీఎంసీలు పెంచడానికి వీలుగా గత ప్రభుత్వంలో 675 కోట్ల రూపాయలతో ప్రాజెక్టు రిపోర్టు తయారుచేసి ఆమోదం కోసం పంపడం జరిగిందన్నారు. ఆయొక్క ప్రాజెక్టు రిపోర్టును ప్రస్తుతం కేటాయింపులలో ఆమోదించినట్లైతే రాయలసీమ కు తాగు, సాగునీరు అవసరాలకు, చిత్తూరు జిల్లాలోని చివరి ఆయకట్టు వరకు నీరు అందించ డానికి వీలవుతుందని ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి అన్నారు. సభలో తెలుగుదేశం పార్టీ పెద్దలు మాట్లాడుతూ ఈ ప్రాంతంలో ఎకరాకు 60వేల రూపాయలు కౌలు వస్తోందని అబద్దాలను చెప్పించారని ఈ విషయంలో తాను చొరవ తీసుకొని ఈ ప్రాంత రైతులతో మాట్లాడి భూములు కౌలుకు ఇప్పిస్తానని తెలుగుదేశం పెద్దలు ప్రతి రైతుకు ఎకరాకు 60వేల రూపాయల చొప్పున కౌలు ఇప్పిస్తారా అని ప్రశ్నించారు. ఉరవకొండ నియోజకవర్గంలో ఏ అభివృద్ధి పనులైనా దివంగత నేత వై.ఎస్.ఆర్, కిరణ్‌కుమార్‌రెడ్డి ప్రభుత్వాల హయాంలో జరిగినవేనని దీనిపై బహిరంగ చర్చకు తాము సిద్ధమన్నారు. అనంతపురం జిల్లామీద ముఖ్యమంత్రికు అపారమైన ప్రేమ ఉందని



ఎమ్మెల్సీ, శాసన మండలి ప్రివిలేజ్ కమిటీ ఛైర్మెన్ వై.శివరామిరెడ్డి

చెప్పుకుంటూ వచ్చారని అంతటి ప్రేమ అనంతపురం మీద, రాయలసీమ మీద ఉంటే కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన ఏయిమ్స్‌ను మంగళగిరికు ఎందుకు తరలించారో చెప్పాలన్నారు. ఏయిమ్స్ లాంటి ఆసుపత్రి, వైద్యశాల వెనుకబడిన ప్రాంతమైన అనంతపురం నుండి అభివృద్ధి చెందిన ప్రాంతానికి తరలించినపుడే ఈ ప్రాంతంపై మీకున్న ప్రేమ ఏంటో అర్థమైందని ఎద్దేవా చేశారు. ఈ ప్రాంత ప్రజలకు అలాంటి వైద్యశాల, అత్యాధునిక చికిత్సల అవసరం లేదా అని ప్రశ్నించారు. ఇప్పుడు మీరు ఏయిమ్స్ లాంటి వైద్యశాల ఇక్కడ నెలకొల్పగలుగుతారా అని ప్రశ్నించారు. లా-యూనివర్సిటీ కూడా రాయలసీమ ప్రాంతమైన కర్నూలు నుండి తరలించారని ఇదేనా రాయలసీమ మీద మీకున్న ప్రేమని ప్రశ్నించారు. సాంకేతికతతోనే ఏదైనా సాధ్యమని చెప్పుకుంటూ వచ్చారని మరి రాజధాని అభివృద్ధికు వేలాది కోట్ల రూపాయలు ఎందుకు ఖర్చు చెస్తున్నారని అభివృద్ధి అంటే ఒక ప్రాంతానికే పరిమితం చేయడం కాదని, రాష్ట్రంలో అన్ని ప్రాంతాలను సమతుల్యంగా అభివృద్ధి చేయడం కాదా అన్నారు. అలా వివిధ ప్రాంతాలను సమతుల్యంగా అభివృద్ధి చేస్తూ సాంకేతికంగా వాటిని క్రోడీకరిస్తేనే అది అసలు సిసలైన అభివృద్ధన్నారు. అలా కాకుండా అభివృద్ధిని ఒకే ప్రాంతానికి పరిమితం చేస్తే ఆ రాష్ట్రం ఎలా పురోగతి సాధిస్తుందని ఎమ్మెల్సీ ప్రశ్నించారు. ప్రభుత్వం ఏర్పడి ఏడాది కావస్తున్నా ఇచ్చిన హామీలను అమలు చేయడంలో చిత్తశుద్ధిని చూపించాలిగాని ఇలా అసత్య ప్రచారాలలో చిత్తశుద్ధిని ప్రదర్శించకూడదంటూ ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి హితవు పలికారు.

# రోడ్డు ప్రమాదంలో తండ్రి కుమారుడు మృతి

### విగతాజీవులుగా రోడ్డులో పడిపోయిన తండ్రి కుమారుడు



రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన రాజశేఖర్ ఫైల్ ఫోటో

**బ్రహ్మ సముద్రం మే 10 ప్రభాతవార్త**

బ్రహ్మసముద్రం మండలం పోబ్బర్లపల్లి గ్రామంలో విషాద ఛాయలు బ్రహ్మ సముద్రం మండల పోబర్లపల్లి గ్రామానికి చెందినవారు వీరు కళ్యాణ దుర్గం లో నివసిస్తున్నారు తిరుపతికి దైవ దర్శనం వెళదామని ఉదయం ఎంతో ఆనందంగా పది మంది దాకా ఎంతో సంతోషంగా బయలుదేరారు. అంతలోనే మృత్యువు వెంటాడింది.. బత్తలపల్లి గ్రామం వద్ద కారు బోల్తా పడింది. ఈ ప్రమాదంలో తండ్రి రాజశేఖర్ (45) కుమారుడు యశ్వంత్ రెడ్డి8 అక్కడికక్క డేమృతి చెందారు. భర్త కుమారుడు కళ్ళెదుటే మృత్యు వాత పడటంతో ఆ తల్లి దీపిక కన్నీరు మున్నీరుగా పిలపించిన తీరు చూపారులను కంటతడి పెట్టించింది. దీపిక సత్యసాయి వాటర్ వర్క్స్ కుందుర్పి మండలం లోజూనియర్ ఇంజనీర్ గా పని చేస్తోంది. వీరిది బ్రహ్మసముద్రం మండలం పోబ్బర్లపల్లి గ్రామం గాయపడినవారు గాజుల మాధవి, గాజుల రాంమోహన్, ప్రశాంత్, సాత్విక్, కౌసల్ కుమార్ జత్విక, హిరధ్య గాయాలు కావడంతో బత్తాలపల్లి గ్రామమలో చికిత్స అందజేస్తున్నారు మెరుగైన చికిత్స కోసం ప్రశాంత్ ను అనంతపురం ప్రభుత్వం అస్పత్రికి తరలించారు.

# వీర జవాన్‌కు కన్నీటితో పాల్యం సుధాకర్ నివాళ్లు

### వీర జవాన్ ఫ్యామిలీకి పాల్యం ఫ్యామిలీ సుధాకర్, మంజు భార్గవి దంపతులు లక్ష నగదు సాయం

**గోరంట్ల మే 10 ప్రభాతవార్త**




లక్ష నగదు సాయాన్ని అందజేస్తున్న సుధాకర్ ఫ్యామిలీ.

ఇండియా పాకిస్తాన్ యుద్ధంలో వీరమరణం పొందిన మురళి నైట్ కుటుంబానికి నవజ సేవకులు రియాల్టర్ పాల్యం సుధాకర్ మంజు భార్గవి దంపతులు తమ దేశభక్తిని మానవత్వాన్ని చాటుకునే విధంగా మురళి కుటుంబానికి లక్ష రూపాయల నగదు అందజేసి ఆదర్శంగా నిలిచారు.గోరంట్ల మండలంలోని కల్లి తాండా లో యుద్ధంలో వీరమరణం పొందిన మురళి నాయక్ కుటుంబాన్ని పాల్యం సుధాకర్ దంపతులు పరామర్శించి మురళి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం గిరిజన సంఘ నాయకులు మధ్య పాల్యం సుధాకర్, మంచి భార్గవి దంపతులు విరమణ పొందిన మురళి తల్లిదండ్రులకు లక్ష రూపాయల నగదు అందజేసి తమ మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో గోరంట్ల జడ్పిటిసి పాలే జయరామ్ నాయక్, రంగనాయక్, భాస్కర్ నాయక్, వాసు నాయక్, రవి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు తన నెల వేతనం చెక్కును వీరజవాన్ కుటుంబానికి అందజేత

### - వీర జవాన్ మురళి నాయక్ కుటుంబాన్ని పరామర్శించిన ధర్మతేజ




నివాళులు అర్పిస్తున్న ధర్మతేజ

**అనంతపురం, మే 10 ప్రభాతవార్త బ్యూరో**

శ్రీ సత్యసాయి జిల్లా గోరంట్ల మండలం కల్లితాండా వాసి భారతదేశ రక్షణలో అసువులు బాసిన వీర జవాన్ మురళినాయక్ కుటుంబానికి అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు తన ఒక నెల వేతనం రూ.1.75 లక్షలను ఇచ్చారు. ఇందుకు సంబంధించి



ఎమ్మెల్యే అందించిన చెక్కును మురళీనాయక్‌కు అందజేస్తున్న ధర్మతేజ

చెక్కును శనివారం మురళి కుటుంబ సభ్యులకు టీడీపీ నాయకుడు దేవినేని ధర్మతేజ అందజేశారు. వీరజవాన్ మురళి నాయక్ స్వగ్రామం కల్లితాండాలో వారి ఇంటివద్ద ఆయన చిత్రపటానికి ధర్మతేజ ఘననివాళి అర్పించి తల్లిదండ్రులను ఓదార్చి వారికి యావత్ దేశం అండగా ఉంటుందని ధైర్యం చెప్పి ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు పంపిన చెక్కును వారికి అందజేశారు.

# వీర జవాన్ మురళి నాయక్ ప్రాణాలు కోల్పోవడం బాధాకరం

**పావగడ, మే 10 ప్రభాతవార్త**



వీరమరణం పొందిన జవాన్ మురళి నాయక్ కు నివాళులర్పిస్తున్న మైనార్టీ నాయకులు

మైనార్టీ రాష్ట్ర నాయకుడు షా బాబు భారత్ పాకిస్తాన్ మధ్య జరుగుతున్న యుద్ధంలో పక్క రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్ సత్యసాయి జిల్లా గోరంట్ల మండలం కల్లి తాండా గ్రామానికి చెందిన వీర జవాన్ మురళి నాయక్ ప్రాణాలు కోల్పోవడం చాలా బాధాకరమైనదని కర్ణాటక రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకులు షా బాబు పేర్కొన్నారు శనివారం పావగడ పట్టణంలో జామియా మసీదులో వీరమరణం పొందిన వీర జవాన్ మురళి నాయక్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. మురళి నాయక్ ధైర్య సాహసాలు దేశానికి స్ఫూర్తిదాయకమన్నారు. ఆయన మరణం దేశం మొత్తం చిరకాలం గుర్తించుకొంటుందన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలన్నారు. ఈ సందర్భంగా జామియా మసీద్ హజరత్ ముబారక్, కౌన్సిలర్ ఇమ్రాన్, ఆర్‌టిఖాన్, నిజాం అలీ, గౌస్ మదిన్, సాదిక్, షఫీ, మెకానిక్ మర్జాన్, రియాజ్, నజరుల్లా, షమీవుల్లా తదితరులు ఉన్నారు.

# నంది వాహనంపై ఊరేగిన సంగమేశ్వరుడు

### నేడు శివపార్వతుల కళ్యాణోత్సవం

### ఆదివారం ll గంటలకు సంగమేశ్వర స్వామి రథోత్సవం

**కొత్తచెరువు మే 10 ప్రభాతవార్త**

కొత్తచెరువు మండలం కేంద్రంలో ఈ నెల 6 నుంచి ప్రారంభమైన శ్రీ సంగమేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం రాత్రి నంది వాహనం పై సంగమేశ్వర స్వామి కమ్మ పాలెం ,ధర్మవరం రోడ్డు పుట్టపర్తి రోడ్డు తదితర ప్రాంతాల్లో ఊరేగారు ప్రత్యేకంగా అలంకరించబడిన నంది వాహనంపై శ్రీ సంగమేశ్వర స్వామి విగ్రహ ఉత్సవమూర్తులను ఉంచి మేళ తాళాలతో ఊరేగించారు ఈ సందర్భంగా భక్తాదులు స్వామివారికి పల పుష్పాలు సమర్పించి కొబ్బరికాయలు కొట్టారు ఆలయ అర్చకులు సాయినాథ్ శర్మ భక్తాదులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు ఆదివారం సాయంత్రం ఏడు గంటలకు శ్రీ సంగమేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శివపార్వతుల కళ్యాణోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించబడును ఆదివారం ఉదయం 11 గంటలకు ఆ సంగమేశ్వర స్వామి రథోత్సవం ,13 న పార్వే టో త్సవం 14న వసంతోత్సవం తో బ్రహ్మోత్సవాలు ముగుస్తాయని ఆలయ ధర్మకర్త కెసి మనోహర్ కమిటీ సభ్యులు తెలిపారు.

03ATP10_03ATP10.qxd 10-05-2025 PM 11:35 Page 1



## క్రికెట్ అభివృద్ధికి చంద్రమోహన్ విశేష కృషి చేశాడు

**చంద్ర పేరు మీద రాష్ట్రస్థాయి క్రికెట్ టోర్నీ : మచ్చా రామలింగారెడ్డి**



చంద్రమోహన్ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న దృశ్యం

అనంతపురం క్లాక్ టవర్, మే 10, ప్రభాతవార్త

అనంతపురం జిల్లాలో క్రికెట్ అభివృద్ధి కోసం సీనియర్ క్రికెటర్ చంద్రమోహన్ విశేషంగా కృషి చేశారని ఎందరో యువ క్రికెటర్లను తయారుచేసి ప్రోత్సహించారని నేటి యువ క్రికెటర్లకు చంద్రమోహన్ స్ఫూర్తి నిస్తాడని మచ్చా రామలింగారెడ్డి అధ్యక్షులు వెటర్న్స్ క్రికెట్ అసోసియేషన్ మాజీ మేనేజర్ ఆంధ్ర మహిళా క్రికెట్ ఆపరేషన్స్ అన్నారు. అనంతపురం నగరంలోని ఆర్డీటి స్టేడియం నందు సీనియర్ క్రికెటర్ చంద్రమోహన్ మెమోరియల్ క్రికెట్ టీ20 టోర్నమెంట్ ని శనివారం ఉదయం ప్రారంభ సమావేశం జరిగింది ఈ సమావేశానికి భీమలింగారెడ్డి జిల్లా క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి అధ్యక్షత వహించారు ప్రారంభ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మచ్చ రామలింగారెడ్డి మాట్లాడుతూ చంద్ర పేరు మీద రాబోవు రోజుల్లో ఆయన మిత్రులుగా ఒక రాష్ట్ర స్థాయి క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం జరుగుతుందని అందులో చంద్రతో కలిసిన ఆడిన క్రికెటర్లు అందరినీ కూడా ఆహ్వానిస్తామని పెద్ద ఎత్తున టోర్నమెంట్ నిర్వహించి జిల్లా ఖ్యాతి పెంచుతామని మచ్చ అన్నారు. సీనియర్ క్రికెటర్ స్వర్గీయులు ఎస్. చంద్రమోహన్ జ్ఞాపకార్థం అనంతపురం జిల్లా క్రికెట్ అసోసియేషన్ ఆర్డీటీ సంయుక్తంగా నిర్వహిస్తున్న సీనియర్ టి20 మ్యాచ్‌లు ఆర్డీటీ క్రీడా మైదానంలో అట్టహాసంగా ప్రారంభమై రసవత్తరంగా మొదటి రోజు మ్యాచ్‌లు జరిగాయి. టోర్నమెంట్ ప్రారంభానికి ముందు సీనియర్ క్రికెటర్లు మచ్చా రామలింగారెడ్డి, భీమలింగారెడ్డి, వెంకటేష్, మురళి స్వర్గీయ చంద్రమోహన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ క్రికెటర్లు యుగంధర్ రెడ్డి, విజయరాజు, నరేష్, బొమ్మన్న తదితరులు పాల్గొన్నారు.

## జవాన్ మురళీనాయక్‌కు ఘనంగా నివాళులు



నివాళులు అర్పిస్తున్న దృశ్యం

అనంతపురం, మే 10 ప్రభాతవార్త బ్యూరో

మే 8వ తారీఖున పాకిస్తాన్‌తో యుద్ధంలో వీరోచితంగా పోరాటం చేసి వీర మరణం పొందిన ఇండియన్ ఆర్మీ జవాన్ మురళీనాయక్ ఇంటిని గుంటూరు నగరపాలక సంస్థ మేయర్ కోవెలమూడి రవీంద్ర నాని సందర్శించి ఆర్మీ జవాన్ మురళీనాయక్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ప్రభుత్వం మీకు అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ విషయాన్ని సీఎం దృష్టికి తీసుకెళ్తామని మురళి నాయక్ తల్లిని ఓదార్చారు. ఆయనతోపాటు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి రాయల్ మురళి. అనంతపురం పార్లమెంట్ మీడియా కోఆర్డినేటర్ .కూచి హరిప్రసాద్ .తెలుగుదేశం నాయకులు కొండవీటి సుధాకర్ నాయుడు. చంటి. పాల్గొని ఇద్దరు పటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.

## ఆర్డిటిని కాపాడుకుందాం.. కొనసాగుతున్న ధర్నా



యుద్ధంలో వీర మరణం పొందిన జవాన్‌కు నివాళులు అర్పిస్తున్న దృశ్యం

అనంతపురం, మే 10 ప్రభాతవార్త బ్యూరో

ఆర్డిటి సంస్థను కాపాడుకుందామని మాజీ సైనికుల సంఘం అధ్యక్షులు కెప్టెన్ షేకన్న పేర్కొన్నారు. శనివారం అనంతపురం జిల్లా కలెక్టర్ ఎదురుగా విన్సెంట్ ఫెర్రర్ విగ్రహానికి మాజీ సైనికుల సంఘం అధ్యక్షుడు కెప్టెన్ షేకన్న పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆర్డిటిని కాపాడవలసిందిగా కోరుతూ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆర్డిటి ఎఫ్‌సిఆర్‌ఏ వెంటనే పునర్దరిస్తూ ఆర్.డి.టిని కాపాడవలసిందిగా కోరుతూ అనంతపురం జిల్లా మాజీ సైనికులు, ప్రజా సంఘాలు కార్మిక నేతలు, రైతు నేతలతో పాటు అనేకమంది ధర్నాలో పాల్గొన్నారు. ఆర్‌డిటి అందించిన సేవలను గురించి అనంతపురం జిల్లా మాజీ సైనికుల సంఘం అధ్యక్షులు వివరించారు. ఇందులో అనేక మంది మాజీ సైనికులు సైతం కోరారు. అనంతరం ఆఖరుగా ఇండో పాక్ యుద్ధంలో వీరమరణం పొందిన మురళి నాయక్‌కు నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి అన్ని ప్రజా సంఘాలు సాకే హరి, కేజీ అనిల్ కుమార్, మాజీ సైనికుల సంఘం తరఫున ఈ.నాగిరెడ్డి, ఈ.రంగారెడ్డి, బి.రవికుమార్, బండి వెంకటరమణ, ఎం.నరసింహులు, ఎస్.ఖాజామొద్దీన్, బాల నాగరాజు, మహమ్మద్ గౌస్, బి.ఏ హుస్సేన్, రాంగోపాల్, అబూ సలేహ, చిరంజీవి, నంజుండయ్య, దత్తయ్య, సుబ్బరాజు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలల పునఃవ్యవస్థీకరణలో ఉన్న అసంబద్దాలను తొలగించాలి

**- 12న యుటిఎఫ్ ధర్నా**

అనంతపురం న్యూటౌన్, మే 10 ప్రభాతవార్త

పాఠశాలల పునఃవ్యవస్థీకరణలో ఉన్న అసంబద్దాలను తొలగించాలని ధర్నా యుటిఎఫ్ నాయకులు నోటీసును డీఈవో ప్రసాద్ బాబుకు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గోవిందరాజులు, లింగమయ్యలు మాట్లాడుతూ.. అన్ని ప్రాథమిక పాఠశాలలో 1:20 నిష్పత్తి ప్రకారం ఉపాధ్యాయులను నియమించాలని, అన్ని మోడల్, ప్రైమరీ పాఠశాలల్లో 5 తరగతులు బోధించడానికి ఐదుగురు టీచర్లను నియమించాలని, విద్యార్థుల సంఖ్య 75 మించితే పిఎస్, హెచ్ఎం పోస్టు అదనంగా కేటాయించాలని, అలాగే విద్యార్థుల సంఖ్య 120కి మించితే 6వ ఎస్.జి.టి పోస్ట్‌ను, ఆ పైన ఉన్న ప్రతి 30 మందికి ఒక ఎస్జీటీ చొప్పున కేటాయించాలని, ఉర్దూ మైనర్ మీడియం బోధించే ఉపాధ్యాయులను తెలుగు మీడియం ఎస్జీటీ స్కూల్ అసిస్టెంట్‌లతో కలిపి లెక్కించి పోస్టులు కేటాయించడం సరికాదని, ఆ పోస్టులు అదనంగా ఇవ్వాలని, తదితర డిమాండ్‌లు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గోవిందరాజులు జిల్లా ప్రధాన కార్యదర్శి లింగమయ్య, రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు రమణయ్య, జిల్లా కార్యదర్శి సుబ్బరాయుడు, నాయకులు బ్రహ్మానంద, శ్రీనివాసులు, శేషప్ప, రమేష్, ఓబుళపతి, వెంకటనాయుడు, శివరుద్రప్ప, తదితరులు పాల్గొన్నారు.

## డిఎస్సీ హిందీ ఆన్‌లైన్ రాష్ట్రస్థాయి ఉచిత మోడల్ టెస్ట్

అనంతపురం న్యూటౌన్, మే 10 ప్రభాతవార్త

హిందీ సేవా సదన్ ఆధ్వర్యంలో ఈ నెల 16న హిందీ సేవా సదన్ యాప్‌లో డిఎస్సీ హిందీ ఆన్‌లైన్ రాష్ట్రస్థాయి ఉచిత మోడల్ టెస్ట్ నిర్వహణ రాష్ట్రంలోని డిఎస్సీ హిందీ అభ్యర్థులందరు సద్వినియోగం చేసుకోవాలని హిందీ సేవా సదన్ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి ఎస్.గైబువల్లి ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ఇతర వివరాలకు 9581386150, 9553677119, 9848783787లలో సంప్రదించాలన్నారు.

## ఆర్డిటి తరలిపోతే చీకట్లోకి పేదల బతుకులు

**- ఆరో రోజు రిలే దీక్షలో వై.మధుసూదన్ రెడ్డి**



మాట్లాడుతున్న వై.మధుసూదన్ రెడ్డి

అనంతపురం న్యూటౌన్, మే 10 ప్రభాతవార్త

ఆర్డిటి తరలిపోతే చీకట్లోకి పేదల బతుకులు వెళ్లడం ఖాయమని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వై.మధుసూదన్ రెడ్డి అన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు అఖిలపక్ష కమిటీ జేపీసీ కన్వీనర్ సాకే హరి అధ్యక్షతన దేశ ప్రజలకు భద్రత కల్పించడంలో అమరత్వం పొందిన వీర సైనికుడు మురళి నాయక్‌కు నివాళులు అర్పించి, మౌనం పాటించారు. అనంతరం దీక్షలు ఆరో రోజుకు చేరుకున్నాయి. దీక్షలకు మద్దతుగా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వై.మధుసూదన్ రెడ్డి విచ్చేసి మాట్లాడారు. 56 సంవత్సరాల సుదీర్ఘకాలం పేద ప్రజలకు సేవలు చేయడమే ప్రథమ లక్ష్యంగా పెట్టుకొని ఎన్నో రకాల అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిన ఆర్డిటిని అనంత జిల్లాకు ఆర్డిటిని దూరం చేయాలను కోవడం కేంద్ర ప్రభుత్వానికి తగదన్నారు. మాజీ సైనికుల అధ్యక్షులు షేకన్న మాట్లాడుతూ దేశ రక్షణ ఎంత అవసరమో ప్రజలకు సేవలు కూడా అంతే అవసరమనే రీతిలో ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ సైనికుడిలా చేసిన కృషి మరువలేని దన్నారు. వికె రంగారెడ్డి మాట్లాడుతూ కుల మతాలకు అతీతంగా ప్రభుత్వాలకు ప్రత్యామ్నాయంగా అన్ని రంగాలలో ఆర్డీటీ పాత్ర అమోఘ మన్నారు. పేదలను కన్న తల్లిల హక్కును చేర్చుకున్న ఆర్డిటి దూరమవు తుందంటే గుండె తరుక్కుపోతుందన్నారు. రిటైర్డ్ డిప్యూటీ కలెక్టర్ గోవిందు రాజులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకొని కేంద్రంతో మాట్లాడి ఆర్డిటి పునరుద్దరించేలా కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో డిస్కవరీ అనిల్ కుమార్, ఐసా వేమన, నాగిరెడ్డి, అల్తాఫ్, రాయల్ కొండయ్య, సాకే శంకర్, ఎంఎండి ఇమామ్, కోట్ల గంగాధర్, కెపి రాజు, సుగామంచి శ్రీనివాసులు, టీవీ రెడ్డి, బికేఎస్ ఆనంద్, కృష్ణారెడ్డి, వరికూటి కాటమయ్య, సాకే గోవర్ధన్, కొడవండ్ల నరేష్, నాగరాజు, రామకృష్ణ, రాకెట్ల సూర్యనారాయణ, ఆదాం, ఆశా రాణి పాల్గొన్నారు.

## చాగల్లు రిజర్వాయర్‌లో వ్యక్తి గల్లంతు

శింగనమల, మే 10 ప్రభాతవార్త



గల్లంతైన వ్యక్తి కోసం గాలిస్తున్న దృశ్యం

మండల పరిధిలోని ఉల్లికల్లు గ్రామం వద్ద రిజర్వాయర్ బ్యాక్ వాటర్‌లో వ్యక్తి గల్లంతైనట్లు స్థానికులు తెలిపారు. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల మేరకు ఉల్లికల్లు గ్రామానికి చెందిన శ్రీరాములు(48) గ్రామానికి ఆనుకుని ఉన్న రిజర్వాయర్ బ్యాక్ వాటర్‌లో దిగడంతో దాదాపు 30 అడుగుల లోతు ఉన్న ప్రాంతంలో గల్లంతైనట్లు తెలిపారు. స్థానికులు అటువైపు వచ్చి శ్రీరాములు బట్టలు,చొప్పులు చూసి కుటుంబ సభ్యులకు సమాచారం అందివ్వడంతో పోలీసులు, స్థానికులు కలిసి గాలింపు చర్యలు చేపట్టినా, సాయంత్రం అయినా శ్రీరాములు ఆచూకీ కనిపించలేదు. శ్రీరాములుకు భార్య ఓబులమ్మ, కుమారుడు రాము ఉన్నారు.

## వీర జవానుకు మద్దతుగా సంఘీభావ ర్యాలీ



ర్యాలీ చేస్తున్న యువకులు

శింగనమల, మే 10 ప్రభాతవార్త

ఆపరేషన్ సింధూర్‌లో భాగంగా పాకిస్తాన్ సైనికులతో విరోచితంగా పోరాడి అమరులైన వీర జవాన్ మురళీనాయక్‌కు మద్దతుగా శనివారం మండల కేంద్రంలో యువత పెద్ద ఎత్తున ఆర్టిసి బస్టాండ్ వద్ద నుంచి గ్రామం మొత్తం కొవ్వొత్తులు వెలిగించి సంఘీభావ ర్యాలీ చేశారు. ఈ సందర్భంగా యువత మాట్లాడుతూ.. పాకిస్తాన్ ఉగ్రవాదం నశించాలని నినాదాలు చేస్తూ జాతీయ జెండాతో ర్యాలీ నిర్వహించారు. ఉగ్రవాదాన్ని అణచివేసే దిశగా భారత ప్రభుత్వం భారత సైన్యం తలపెట్టిన ఆపరేషన్ సింధూర్‌కు ప్రతి ఒక్కరూ మద్దతు ఇవ్వాలని పేర్కొన్నారు.

## జవాన్ కు కొవ్వొత్తులతో ర్యాలీ



వీరమరణం పొందిన మురళీనాయక్ కొవ్వొత్తుల ర్యాలీ

బుక్కరాయసముద్రం మే 10 ప్రభాతవార్త

బుక్కరాయసముద్రం మండల కేంద్రంలో శనివారం రాత్రి ఇండియా-పాకిస్తాన్ యుద్ధం నేపథ్యంలో వీరమరణం పొందిన జవాన్ మురళీనాయక్ చిత్రపటానికి నివాళులర్పించి అనంతరం టిడిపి నాయకుల ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగ పలువురు టిడిపి నాయకులు మాట్లడుతూ మురళీనాయక్ తన మరణంతో దేశానికే కీర్తి తెచ్చాడు,దేశం ప్రాణాలను తృణప్రాయంగా వదిలిన వీరుడి త్యాగాన్ని ప్రతీ ఒక్కరం గుర్తించుకుందాం.ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా అదికార ప్రతినిధి పర్వతనేని శ్రీధర్‌బాబు,మండల కన్వీనర్ అశోకుమార్,మాజి సర్పంచులు లక్ష్మినారాయణ,ఎస్.నారాయణస్వామి,కేశన్న,రంగమ్మ, చెరుకూరి నారాయణస్వామి,దాసి,పెద్దబాబాయ్య, నియోజకవర్గం తెలుగుయువత అధ్యక్షులు బూసిగాని నరేంద్ర,డీలర్ జింకా శివా,ఓబన్న,సన్న,రవి,తోపాటు పలువురు టిడిపి నాయకులు కార్యకర్తలు తదితిరులు పాల్గొన్నారు.

## విద్యాసంవత్సరం ముగిసినా... అందని డైట్ బిల్లులు...!

మొదటిపేజీ తరువాయి....

వాస్తవమే. అందుకు సంబంధించి బడ్జెట్ వచ్చింది. వెంటనే బిల్లులు చెల్లించడానికి చర్యలు తీసుకుంటాం.

**బిల్లులు పంపించాము**

**డిటిడబ్ల్యూవో రామాంజినేయులు**

జిల్లాలో 5 ఎస్టీ హాస్టల్స్‌కు జనవరి నుండి ఏప్రిల్ వరకు నాలుగు డైట్ బిల్లులు పెండింగ్ ఉన్న మాట వాస్తవమే. నాలుగు నెలల బిల్లులు పంపించాము. అతి త్వరలోనే మంజూరు అవుతాయి.

**బిల్లులు పెండింగ్ ఉన్నది వాస్తవమే**

**బీసీ వేల్ఫేర్ డీడీ ఖుష్బూ కొఠారి**

జిల్లాలో 55 బీసీ హాస్టల్స్‌లో పోస్ట్ మెట్రిక్ హాస్టల్స్‌కు ఆరు నెలలు, ప్రీ మెట్రిక్ హాస్టల్స్‌కు మూడు నెలలుగా డైట్ బిల్లులు పెండింగ్ ఉన్న మాట వాస్తవమే. బడ్జెట్ కూడా వచ్చింది. అతి త్వరలోనే బిల్లులు చెల్లిస్తాం.

**జిల్లా పోలీసు, కుటుంబ సభ్యుల సంక్షేమం కోసం**

## ఉచిత మెగా వైద్య శిబిరం



మాట్లాడుతున్న జిల్లా ఎస్పీ జగదీష్

అనంతపురం కలెక్టరేట్ మే 10 ప్రభాతవార్త

స్థానిక పోలీసు కాన్ఫరెన్స్ హాలులో ఉచిత మెగా వైద్య శిబిరం భారీగా పాల్గొని క్యాన్సర్ స్క్రీనింగ్ మరియు ఇతర ఆరోగ్య సమస్యలకు సంబంధించి టెస్టులు, చెకప్స్ చేయించుకున్న పోలీసు సిబ్బంది, కుటుంబ సభ్యులు. ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా ఎస్పీ ప్రాథమిక దశలోనే గుర్తించి చికిత్స తీసుకుంటే క్యాన్సర్ ప్రాణాంతకం కాదని వెల్లడించిన జిల్లా ఎస్పీ. క్యాన్సర్ రాకుండా తీసుకునే ముందస్తు జాగ్రత్తలపై అవగాహన చాలా ముఖ్యం. అనుమానం వస్తే డాక్టర్లను సంప్రదించి తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కాన్ఫరెన్స్ హాలులో పురుషులు, మహిళలకు వేర్వేరుగా ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి ఫిజీషియన్, గైనకాలజీ, ఆంకాలజీ, తదితర విభాగాలకు సంబం ధించి నిపుణులైన బసవ తారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ , రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ డాక్టర్లచే హెల్త్ చెకప్‌లు నిర్వహించారు.అనంతరం బసవ తారకం హాస్పిటల్ కు సంబం ధించిన ప్రత్యేక బస్సులోనే అత్యాధునిక పరికరాల ద్వారా ఆయా విభాగాల్లో నిపుణులైన డాక్టర్లు, టెక్నీషియన్లచే క్లినికల్ ఎగ్జామి నేషన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ డి.వి.రమణమూర్తి, జిల్లా మాజీ గ్రంథాలయ ఛైర్మన్, నందమూరి బాలకృష్ణ అభిమాన సంఘం అధ్యక్షులు గౌస్ మహమ్మద్దీన్, హైదరాబాద్ బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ , రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ గైనకాలజిస్ట్ శ్రవణకుమారి, హెచ్ఒడీ క్యాన్సర్ ప్రివెన్షన్ కృష్ణప్రసాద్, ఫిజీషియన్ రవిశంకర్ ప్రసాద్, రేడియాలజిస్ట్ శరత్ కుమార్, డిఎంఎస్ సులోచనారాణి, ఆర్టి రిజిష్టర్ అమూల్య , ఆర్టి డిఎస్పి సాయి మనోజ్, జిల్లా పోలీస్ వైద్యులు వెంకటేష్ ప్రసాద్, ఏఆర్ డీఎస్పీ నీలకంఠేశ్వర్ రెడ్డి, సి.ఐలు ధరణికిశోర్, క్రాంతికుమార్, కనుమూరి సాయినాథ్, శ్రీకాంత్ యాదవ్, శాంతిలాల్, హరినాథ్, వలీబాషా, ఆర్ఐలు పవన్ కుమార్, మధు, బాబు, జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహక్ కమీటీ సభ్యులు త్రిలోక్ నాథ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆర్ ఎస్ ఐ జాఫర్, గాండ్ల హరినాథ్, లక్ష్మి నారాయణ, సరోజ, నాగరాజు మరియు పోలీసులు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## దైవ దర్శనానికి వెళుతూ.. పరలోకాలకు...









గాయపడిన మాధవి, కౌటిల్య కుమార్, సాన్విక, వీరాధ్య

మొదటిపేజీ తరువాయి....

..వెళుతూ ప్రమాదానికి గురైంది. బత్తలపల్లి గ్రామం అనంతపురం కు వెళ్లే వై జంక్షన్ కు కొద్ది దూరంలో కారు డ్రైవర్, ఓనర్ అయిన రామ్మోహన్ కారు నడుపుతూ వేగాన్ని అదుపు చేయలేక కారు ఉన్నఫలంగా బ్రేక్ వేయడంతో అదుపుతప్పి కారు బోల్తా పడింది. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న కారు డ్రైవర్, ఓనర్ అయిన రామ్మోహన్, అతని భార్య మాధవి, వీరి కుమార్తెలు సాన్విక పదకొండ సంవత్సరాలు, జశ్విత 8 సంవత్సరాలు, కౌటిల్ కుమార్ నాలుగున్నర సంవత్సరం, రాజశేఖర్ రెడ్డి, భార్య దీపిక, కుమారుడు యస్విత్ రెడ్డి (7),కుమార్తె వీరాధ్య 3 సంవత్సరాలు, స్నేహితుడైన ప్రశాంత్ కుమార్ లు కారు ప్రమాదంలో దెబ్బలు తగిలి రోడ్డుపై పడి పోయారు. రోడ్డుపై వెళ్లేవారు, స్థానికులు అందించిన సమాచారం మేరకు బత్తలపల్లి పోలీస్లు, 108 సిబ్బంది సహాయంతో సంఘటన స్థలానికి చేరుకుని క్షతగాత్రులను బత్తలపల్లి ఆర్ డి టి హాస్పిటల్ కు తరలించారు. ఆర్ డి టి హాస్పిటల్ లో రాజశేఖర్ రెడ్డి, యశ్విత్ రెడ్డిలు మృతి చెందారు. తండ్రి, కుమారుడు మృతితో ఆ కుటుంబం తీవ్ర విషాదంలో మునిగిపోయింది. ప్రశాంత్ కుమార్కు తీవ్రగాయాలు కావడంతో ఆర్ డి టి లో ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన చికిత్స నిమిత్తం అనంతపురంకు తరలించారు. మిగిలిన క్షతగాత్రులకు ఆర్ డి టి హాస్పిటల్ లో చికిత్స అందిస్తున్నట్లు తెలిపారు. ప్రమాదానికి కారణమైన కారు డ్రైవర్ పై రాజశేఖర్ రెడ్డి భార్య దీపిక ఇచ్చిన ఫిర్యాదు మేరకు బత్తలపల్లి ఏఎస్ఐ రమేష్ కేసు నమోదు చేసుకుని, మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ధర్మవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## భారత ముద్దుబిడ్డ వీర జవాన్ మురళి నాయక్

**- ఎమ్మెల్యే కందికుంట ఆధ్వర్యంలో 100 వాహనాల్లో గోరంట్లకు బయలుదేరివెళ్లిన టిడిపి శ్రేణులు, ప్రజలు.**



కదిరి నుంచి వాహనాల్లో కల్లి తాండాకు బయల్దేరిన టిడిపి శ్రేణులు

కదిరి, మే 10 ప్రభాతవార్త

భారత్ పాక్ సరిహద్దుల్లో జరిగిన యుద్ధంలో వీరమరణం పొందిన శ్రీ సత్య సాయి జిల్లా గోరంట్ల మండలం కల్లి తండా కు చెందిన వీర జవాన్ కడచారి చూపు చూసేందుకు కదిరి నియోజవర్గం నుండి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ఆధ్వర్యంలో శనివారం దాదాపు 100 వాహనాల్లో టిడిపి శ్రేణులు ప్రజలు భారీగా తరలి వెళ్లారు. భారత ముద్దుబిడ్డ వీర జవాన్ మురళి నాయక్ కు నివాళులర్పించేందుకు నియోజకవర్గ వ్యాప్తంగా పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. భారత్ మాతకు జై... అమర్ హై మురళి నాయక్ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేయడంతో కదిరి పట్టణం మారుమోగింది. భారీ వర్షాన్ని సైతం లెక్కచేయకుండా వీర జవాన్ అంతిమయాత్రలో పాల్గొనేందుకు వేలాదిగా తరలి వెళ్లారు.

## మురళి నాయక్‌కు ఘన నివాళులు

తనకల్లు, మే 10, ప్రభాతవార్త

పాకిస్తాన్ భారతమధ్య యుద్ధంలో అమరుడైన తెలుగుజాతి జవాన్ మురళి నాయక్ మృతి చెందడం చాలా బాధాకరమని ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు బి రాంప్రసాద్ నాయక్ గంగులయ్య ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జమ్మూ కాశ్మీర్‌లో పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతీకారంగా మన భారతదేశం ఆపరేషన్ సింధూర్ లో భాగంగా భీకర పోరులో శ్రీ సత్యసాయి జిల్లా పెనుగొండ నియోజకవర్గం గోరంట్ల మండలం కల్లితండాకి చెందిన "మురళి నాయక్" శత్రుమూకతో వీరోచితంగా పోరాడి ప్రాణాలు కోల్పోవడం జరిగింది.ఆయన మరణానికి యావత్ భారతదేశం దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తోంది.మురళి నాయక్ కుటుంబానికి ఆ భగవంతుడు ఆత్మస్థైర్యాన్ని ప్రసాదించాలని కోరుకుంటూ ఆ కుటుంబానికి పగడ సాను భూతి తెలపడం జరిగినదిఆయన మరణానికి సంఘీభావంగా కొవ్వొత్తుల ర్యాలీతో ఘననివాళి అర్పించడం జరిగింది. ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న పాకిస్థాన్ ముష్కరులును మట్టి కరిపించే వరకూ భారత ప్రభుత్వ తివిధ దళాలకు దేశం మొత్తం అండగా ఉంటుందని, సత్య సాయి జిల్లాలో ప్రతి ఒక్క మండలంలో జవాన్ మురళి విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని అన్నారు.

## ఆర్డిటి సేవలు యదాతథంగా కొనసాగించాలి

**- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ**



మాంఛోఫెర్రంతో మాట్లాడుతున్న సిపిఐ రాష్ట్ర నాయకులు

శింగనమల, మే 10 ప్రభాతవార్త

జిల్లాలో కొనసాగుతున్న ఆర్డిటి సేవలు యదాతథంగా కొనసాగించాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ పేర్కొన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని ఆర్డిటి సంస్థ చైర్మన్ మాంఛోఫెర్రర్‌ను సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జగదీష్, జిల్లా కార్యదర్శి జాఫర్, సత్యసాయి జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్‌జిల్లా సహాయ కార్యదర్శి నారాయణస్వామి, రైతు సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కాటమయ్య, సిపిఐ నగర కార్యదర్శి శ్రీరాములు, ఏపి రైతు సంఘం జిల్లా అధ్యక్షులు డి.చిన్నప్ప యాదవ్, సిపిఐ నగర సహాయ కార్యదర్శిలు రమణయ్య, అల్లీపీరా, ఏఐఎస్ఎఫ్ జిల్లాప్రధాన కార్యదర్శి కుళ్లాయి స్వామి, అనంతపురం టౌన్ బ్యాంక్ డైరెక్టర్ రామాంజినేయులు, జిల్లా ఆఫీస్ బేరర్స్ వెంకట్‌నాయక్, మంజునాథ్, సిపిఐ శింగనమల మండల కార్యదర్శి మధు యాదవ్ తదితరులు కలిశారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ఆర్డిటి సంస్థకు ఆపేసిన ఎఫ్‌సిఆర్‌ఏ రెన్యూవల్ తిరిగి పునరుద్దరించాలని, ఆర్డిటి సంస్థ చేస్తున్న సేవలను గుర్తించి మద్దతు ఇవ్వాలని మాంఛోఫెర్రర్‌కు సంఘీభావం తెలిపినట్లు తెలిపారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి

అనంతపురం రూరల్, మే 10 ప్రభాతవార్త





మృతుల కుటుంబాలను పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి

రూరల్ మండలం కందుకూరు గ్రామ సర్పంచు ప్రశాంత్‌కుమార్ తండ్రి లింగమయ్య రెండు నెలల క్రితం అనారోగ్యంతో మృతి చెందారు. శుక్రవారం కందకూరు ప్రశాంత్ నివాసానికి వెళ్లిన మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యంగా ఉండాలని అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా కల్పించారు. రూరల్ మండలం ఇటుకులపల్లి గ్రామానికి చెందిన మాజీ వార్డ్ మెంబర్ సాకే నల్లప్ప ఇటీవల మృతి చెందాడు. శుక్రవారం ఇటుకులపల్లి గ్రామానికి వెళ్లిన మాజీ ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి నల్లప్ప కుటుంబసభ్యులను పరామర్శించారు. అనంతరం అదే గ్రామానికి చెందిన యువకుడు రాజేష్ సూసైడ్ చేసుకొని మృతి చెందగా రాజేష్ కుటుంబ సభ్యులను పరామర్శించారు.. అనంతరం ఆదే గ్రామానికి ఈశ్వరమ్మ అనార్యోగ్యంతో మృతి చెందగా ఈశ్వరమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించారు.రూరల్ మండలం ఆకుతోటపల్లి గ్రామానికి చెందిన జి.ఈశ్వర్ రెడ్డి గారి భార్య ఒక నెల క్రితం క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ మృతి చెందారు శుక్రవారం గ్రామానికి వెళ్లిన మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి మృతి చెందిన కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యంగా ఉండాలని అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో మండల ఆయా గ్రామాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యేకు ధన్యవాదములు తెలిపిన ఎస్సీ సెల్ విభాగం నియోజకవర్గ అధ్యక్షులు



సి పి ఓబిలేసుని సన్మానిస్తున్న దృశ్యం

అనంతపురం రూరల్, మే 10 ప్రభాతవార్త

రాప్తాడు నియోజకవర్గ ఎస్సీ సెల్ విభాగం అధ్యక్షులుగా నియమించబడిన సిపి ఓబిలేసు, నియోజకవర్గ, మండల, గ్రామ వైసిపి నాయకులతో కలిసి మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాశ్ రెడ్డి ని కలిసి ధన్యవాదములు తెలియజేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి మాట్లుడుతూ నియోజ వర్గంలో గల ఎస్సీల సమస్యలపై పోరాటం చేస్తూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయడంతో పాటు నియోజకవర్గంలో పార్టీని మరింత పటిష్టంగా ముందుకు సాగే విధంగా గ్రామాల్లోని అందర్నీ కలుపుకొని ముందుకు సాగాలని ఎస్సీ సెల్ నియోజకవర్గ విభాగం అధ్యక్షులు సి పి ఓబిలేసుకి తెలియజేశారు. తప్పకుండా నియోజకవర్గంలో గల ఎస్సీల సమస్యల పై పోరాటం చేయడంతో పాటు, నియోజవర్గంలో పార్టీ పటిష్టకు నా వంతు కృషి చేసి పార్టీని మరింత బలోపేతం చేయడము జరుగుతుందన్నారు. అనంతరం మాజీ ఎమ్మెల్యేను వారు సన్మానించారు, అనంతరం నూతనంగా ఎన్నికైన సి పి ఓబిలేసుని మాజీ ఎమ్మెల్యే, మండల స్థానిక నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి చందర్ కుమార్, పుట్టపర్తి జిల్లా కార్యదర్శి నీరు గంటి నారాయణరెడ్డి, రాప్తాడు మండల కన్వీనర్ వెంకటేశు, వైఎస్ఆర్ సీపీ నాయకులు మురళి,నాగేంద్ర,వెంకటేశ్వర్ రెడ్డి, సుబ్బారెడ్డి, రామాంజనేయులు పాల్గొన్నారు.

## గ్రామ ప్రజలు ఎవరు తాగునీటి సమస్యతో ఇబ్బందులు పడకుండా నీరు అందిస్తున్నాం

**- సర్పంచ్ అంజినేయులు యాదవ్.**



సిండికేట్ నగర్ లో బోరుకు చేస్తున్న మరమ్మత్తు పనులను పరిశీలిస్తున్న సర్పంచ్ అంజినేయులు యాదవ్

అనంతపురం రూరల్, మే 10 ప్రభాతవార్త

అనంత రూరల్ మండలం రాచానపల్లి పంచాయితీలో నివసించే ప్రజలు ఎవరు తాగునీటి సమస్యతో ఇబ్బందులు పడకుండా వారికి నీరు అందిస్తానమని సర్పంచ్ అంజివేయులు యాదవ్ తెలిపారు. శనివారం గ్రామంలో నూతనంగా వేసిన బోరు చెడిపోవడంతో ఆ బోరుకు మరమ్మత్తు పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయితీలోని ఉన్న మూడు బోర్లు ఎండిపోయి ప్రజలు తాగునీటి సమస్యతో ఇబ్బందులు పడుతున్న విషయం నా దృష్టికి రావడంతో పంచాయితీలోని ప్రజలు తాగునీటితో ఎటువంటి ఇబ్బందులు పడకుండా తగు చర్యలు తీసుకుని, పంచాయితీలో నూతన బోరులు వేసి నీటీ సమస్యను పరిష్కరించడము జరుగుతుందనీ,కానీ పంచాయితీలోని సిండికేట్ నగర్ సమీపంలో ఇటీవల వేయించిన బోరులోని మోటార్ చెడిపోయి నీరు రాక ప్రజలు ఇబ్బందులు పడుతుండం తో ఆ బోరుకు మరమ్మత్తు పనులు చేయించి మోటారు బిగించి వాటికి పైపులైన్ పనులు చేయించి ప్రజలకు తాగునీరు అందించడంజరుగుతుందన్నారు. వేసవికాలంలో ప్రజలకు నీటీ సమస్యలకు తలేతకుండా తగు చర్యలు తీసుకుంటమన్నారు.

### పిఎం కిసాన్ సమ్మాన్ నిధికి సంబంధం లేకుండా..

## అన్నదాత సుఖీభవ పెట్టుబడి సాయం ఒకేసారి అందివ్వాలి

- హంద్రీనీవా కాలువ 10వేల క్యూసెక్కుల సామర్థ్యానికి పెంచాలి
- ఎపి రైతుసంఘం నేతల డిమాండ్


మాట్లాడుతున్న ఏపి రైతు సంఘం నేతలు

**అనంతపురం, మే 10 ప్రభాతవార్త బ్యూరో**

పిఎం కిసాన్ సమ్మాన్ నిధికి సంబంధం లేకుండా అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రూ.20వేలు ఒకేసారి రైతులకు పెట్టుబడి సాయం కింద అందజేయాలని ఏపి రైతు సంఘం నేతలు డిమాండ్ చేశారు. శనివారం వారు జిల్లా కార్యాలయంలో విలేఖరుల సమావేశంలో జిల్లా కార్యదర్శి ఆర్.చంద్రశేఖర్ రెడ్డి, ఉపాధ్యక్షులు వి.శివారెడ్డి, కమిటీ సభ్యులు సంజీవ రెడ్డి, వన్నూరప్ప పాల్గొన్నారు. ఎపి రైతుసంఘం నాయకులు మాట్లాడుతూ.. జిల్లాలో గత ఖరీఫ్, రబీలో అతివృష్టి అనావృష్టి వలన పంటలు నష్టపోయి, పెట్టిన పెట్టుబడి కూడా రాక రైతులు అప్పుల్లో కూరుకుపోయి దిక్కుతోచని పరిస్థితిలో ఆత్మహత్యలు చేసుకుంటున్నార న్నారు. పండిన కొద్ది పంటలు కూడా మిరప, పత్తి, చీని, అరటి, పోగాకు, పప్పుశనగ, రైతులు గిట్టుబాటు ధరలేక తీవ్రఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రభుత్వం రైతులకు గిట్టుబాటు ధర కల్పిస్తామని హామీ ఇచ్చిన అమలు చేయకుండా, పంటలు కొనుగోలు చేయకుండా ఏవిధంగా రాష్ట్రంలో జిల్లాను మూడవ స్థానంలో నిలుపుతారని ప్రశ్నించారు. ఎన్నికల ముందు పెట్టుబడి ఖర్చులు తగ్గిస్తామని రైతులకు భరోసా కల్పిస్తామని అన్నదాత సుఖీభవ ద్వారా పెట్టుబడి సాయం రైతుకు రూ.20వేల ఇస్తామని హామీ ఇచ్చి సూపర్ సిక్స్‌లో తెలుగుదేశం కూటమి ప్రభుత్వం మేనిఫెస్టోలో ప్రకటించారు.. కానీ నిన్న (శుక్రవారం) ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు జిల్లా పర్యటనలో పీఎం కిసాన్ తో కలిపి రైతులకు పెట్టుబడి సాయం మూడు విడతల్లో ఇస్తామని చెప్పడం రైతులకు అన్యాయం చేయడమే నన్నారు. గత వైసిపి ప్రభుత్వం చేసిన మోసం ఇప్పుడు ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు ప్రభుత్వం కూడా అన్యాయం చేస్తోందన్నారు. కావున మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా ప్రతి రైతుకు రాష్ట్ర ప్రభుత్వం పీఎం కిసాన్ సన్మాన్ నిధితో సంబంధం లేకుండా రూ.20 వేలు ఒకేసారి ఇవ్వాలి, కౌలు రైతులకు పెట్టుబడి సాయం అందే విధంగా ప్రత్యేక చర్యలు తీసుకుని రైతులను ఆదుకోవాలి, హంద్రీనీవా నీవా కాలువ పదివేల క్యూసెక్కుల సామర్థ్యానికి పెంచాలని రైతులు, రైతు సంఘాలు ప్రజాసంఘాలు డిమాండ్ చేస్తుంటే తెలుగు దేశం కూటమి ప్రభుత్వం పట్టించుకోకుండా మొదటి ఫేస్‌లో 3850 క్యూసెక్కుల కుదించి, రెండో ఫేస్‌లో కాంక్రీటు లైనింగ్ పనులు చేయడం వలన హంద్రీనీవా ఆయకట్టు రైతులకు ప్రజలకు తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. కొంతమంది అధికార పార్టీ ఎమ్మెల్యేలు లైనింగ్ పనులు వద్దని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్లినా ముఖ్యమంత్రి పట్టించుకోకుండా లైనింగ్ వేయడం వల్ల భూగర్భ జలాలు అడుగంటిపోయి పండ్ల తోటలు రైతులు తీవ్రంగా నష్టపోయే అవకాశం ఉందన్నారు. కావున ఇప్పటికైనా కాలువ లైనింగ్ పనులు రద్దుచేసి కాలువ పదివేల క్యూసెక్కుల సామర్థ్యానికి పెంచి పిల్ల కాలువలు పూర్తి చేసి ఆయకట్టుకు, చెరువులకు నీరు ఇచ్చి జిల్లా రైతులను ఆదుకోవాలని ఎపి రైతు సంఘం జిల్లా కమిటీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తోందన్నారు.

## అమరవీరుని అంతిమ వీడ్కోలుకు తరలిరండి..

- యుద్ధభూమిలో అసువులు బాసిన వీర జవాను కుటుంబానికి అండగా ఉంటాం
- అన్ని వర్గాలు కలిసికట్టుగా రావాలని పిలుపునిచ్చిన ఎమ్మెల్యే కందికుంట

**కదిరి, మే 10 ప్రభాతవార్త**


మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్

భారత్ పాకిస్తాన్ మధ్య జరుగుతున్న యుద్ధంలో వీరమరణం పొందిన వీరు జవాను మురళి నాయక్ అంతిమ వీడ్కోలు కుల మతాలకు, పార్టీలకు అతీతంగా అన్ని వర్గాలు తరలిరావాలని కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ పిలుపునిచ్చారు. స్థానిక కందికుంట నివాసంలో శనివారం మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందికుంట మాట్లాడుతూ.. యుద్ధభూమిలో శత్రు సైనికులతో వీరోచితంగా పోరాడి 14 మంది పాకిస్తాన్ సైనికులను మట్టుపెట్టి వీర జవానుమురళి నాయక్ నేలకొరగి, భారతమాత ముద్దుబిడ్డగా చరిత్రపుటల్లో నిలిచిపోయాడన్నారు. శ్రీ సత్య సాయి జిల్లా గోరంట్ల మండలం కల్లితండాకు చెందిన వీర సైనికుడు మురళి నాయక్ చేసిన త్యాగం యావత్ భారతావని అతన్ని గుండెల్లో పెట్టుకుని పదిలంగా దాచుకునేలా తన కర్తవ్యం నిర్వహించడం చారిత్రాత్మక విషయమన్నారు. ముఖ్యంగా వీర సైనికుడు మురళి నాయక్ తన ప్రాణాలను పణంగా పెట్టి, తన అసూవులను, తృణ ప్రాయంగా, తుంచివేసి శత్రు సైనికుల గుండెల్లో తూటాలు దించి నేలకొరిగాడన్నారు. జాతి కోసం దేశం కోసం ఆ వీర సైనికుడు చేసిన సేవలు యావత్ భారతదేశం చిరకాలం గుర్తుపెట్టుకోవాలన్నారు. కావున ఆ వీర సైనికుని అంతిమయాత్రకు అన్ని వర్గాలు అన్ని మతాలు అన్ని కులాలు అన్ని పార్టీలు తరలిరావాలని ఎమ్మెల్యే కందికుంట పిలుపునిచ్చారు. సమావేశంలో కౌన్సిలర్ ఇస్మాయిల్, సర్పంచ్ సుదర్శన్ రెడ్డి, టిడిపి నాయకులు రాజేంద్రనాయుడులు పాల్గొన్నారు.

## నేటి తరం యువతకు మురళి ఓ స్ఫూర్తి

### జవాన్ మురళీనాయక్ మరణం దేశంలో అందర్నీ కలచివేసింది
### మురళీ కుటుంబానికి పరామర్శ 2లక్షల రూపాయల సాయం
### గోరంట్ల మండలంలోని కల్లి తండాలో రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్.



మురళి చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న పరిటాల సునీత

**గోరంట్ల మే 10 ప్రభాతవార్త**


మురళి నాయక్ తల్లిదండ్రులను ఓదార్చుతున్న దృశ్యం.

ఓ వైపు ఉప్పొంగే గర్వం మరోవైపు గుండెలు పగిలే బాధ ప్రస్తుతం జవాన్ మురళీ నాయక్ మరణం ద్వారా కనిపిస్తున్న సందర్భాలు ఇవని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. ఇండియాపాక్ యుద్ధం నేపథ్యంలో వీరమరణం పొందిన జవాన్ మురళీ నాయక్ తల్లిదండ్రులను వారు పరామర్శించారు. శనివారం సాయంత్రం గోరంట్ల మండలం కల్లితాండాకు సునీత, శ్రీరామ్ వెళ్లి మురళీ నాయక్ చిత్రపటానికి నివాళులర్పించారు. అక్కడ గుండెలు పగిలేలా రోదిస్తున్న మురళీ తల్లిదండ్రులను వారు ఓదార్చారు. మురళీ తల్లి మాట్లాడలేని పరిస్థితుల్లో ఉండగా.. తండ్రితో మాట్లాడారు. ఆ కుటుంబాన్ని ఓదార్చి 2లక్షల రూపాయల సాయం అందజేశారు. ఈసందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ జవాన్ మురళీ నాయక్ తన మరణంతో దేశానికే కీర్తి తెచ్చాడని.. ఆయన ధైర్య సాహసాల గురించి అంతా చెప్పుకునే స్థాయికి వెళ్లాడన్నారు. ఒక సైనికుడికి ఎన్ని అవార్డులు, రివార్డులు వచ్చినా.. వీరమరణం కంటే గొప్ప అవార్డు లేదన్నారు. ఇండియాపాకిస్థాన్ యుద్ధంలో మన దేశానికి రక్షణ కవచంలా నిలబడి ప్రాణాలు అర్పించి మురళీ ఉన్నత శిఖరాల్లో నిలిచాడన్నారు. అయితే ఉన్న కొడుకుని పోగొట్టుకున్న ఆ తల్లిదండ్రుల ఆవేదనను ఎవరూ తీర్చలేమని.. మురళీ ఆత్మకు శాంతి కలిగేలా యావత్ భారతావణి కోరుకుంటోందన్నారు. మరోవైపు పరిటాల సునీత మాట్లాడుతూ మురళీ నాయక్ దేశం కోసం ప్రాణాలు అర్పించడం గర్వకారణమని.. అయితే అదే సందర్భంగా తల్లిదండ్రులను చూస్తే వర్ణించలేని బాధ గుండెలకు తగులుతోందన్నారు. 25సంవత్సరాలకే తన ప్రాణాన్ని దేశానికి అర్పించడం అన్నది ఎంతో గర్వకారణమన్నారు. మురళీ తండ్రి కూడా తన కొడుకు దేశం కోసం ప్రాణాలు అర్పించాడని గర్వంగా చెబుతున్నారని.. కానీ అదే సందర్భంలో ఉన్న ఒక్క కొడుకును కోల్పోవడాన్ని జీర్ణించుకోలేకపోతున్నారన్నారు. మురళీ మరణం దేశంలో యువతకు స్ఫూర్తిదాయకమని.. అల్లరచిల్లరగా, బాధ్యత లేకుండా తిరుగుతున్న వారు మురళీ త్యాగాన్ని, ధైర్య సాహసాలను చూసి ఎంతో నేర్చుకోవాలన్నారు. మురళీ కుటుంబానికి ప్రభుత్వం కచ్చితంగా అండగా ఉంటుందన్నారు.

## కంట కన్నీరుతో ఉద్యమ గీతాలతో వీర జవాన్ మురళికి నివాళ్లు

### యుద్ధ వీరునికి పాటలతో నివాళులర్పించిన సింగర్ మంగ్లీ, సుభాషిని, బిచ్చు నాయక్




మురళి నాయక్ కు నివాళులర్పిస్తున్న సింగర్ మంగ్లీ బాయ్. గాయని సుభాషిణి.

**గోరంట్ల మే 10 ప్రభాతవార్త**

ఇండియా పాకిస్తాన్ యుద్ధంలో వీరమరణం పొందిన అగ్ని వీర్ జవాన్ మురళి నాయక్ తెలంగాణ సింగర్స్ మంగ్లీ బాయ్, సుభాషిని భాయ్, బిచ్చు నాయక్ లు తమ పాటలతో మురళికి నివాళులు అర్పించారు. గోరంట్ల మండలంలోని కల్లి తాండా కు ప్రఖ్యాత తెలంగాణ సింగర్స్ మంగ్లీ బాయ్, సుభాషిని భాయ్, బిచ్చు నాయక్ ల బృందం శనివారం గ్రామంలోని మురళి నాయక్ కుటుంబాన్ని సందర్శించి మురళి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబాన్ని ఓదారుస్తూ అండగా ఉంటామని మనోధైర్యాన్ని కల్పించారు. ఈ సందర్భంగా వీరమరణం పొందిన మురళి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ సింగర్స్ కన్నీటితో పాడిన పాటలు అందరికంటే కన్నీళ్లు తెప్పించాయి.

## మంత్రి సత్యకుమార్‌ని మర్యాదపూర్వకంగా కలిసిన ఏపీ జేఏసీ అధ్యక్షుడు బొప్పరాజు వెంకటేశ్వర్లు


మంత్రి సత్యకుమార్‌కు పుష్పగుచ్ఛాలు అందజేస్తున్న ఏపి జేఏసి అధ్యక్షులు బొప్పరాజు వెంకటేశ్వర్లు

**అనంతపురం, మే 10 ప్రభాతవార్త బ్యూరో**

అమరావతి ఆంధ్రప్రదేశ్ జాయింట్ యాక్షన్ కమిటీ (ఏపీ జేఏసీ) అధ్యక్షులు, రాష్ట్ర రెవెన్యూ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు బొప్పరాజు వెంకటేశ్వర్లు, శనివారం అనంతపురంలో పర్యటించిన ఆరోగ్య శాఖ సహాయ మంత్రి సత్యకుమార్‌ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సమావేశంలో వెంకటేశ్వర్లు రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల, ముఖ్యంగా రెవెన్యూ శాఖలో పని చేస్తున్న ఉద్యోగుల సమస్యలు, సంక్షేమ కార్యక్రమాలు, పరిపాలనా సవాళ్లపై సవివరంగా చర్చించారు. ముఖ్యాంశాలుగా ఉద్యోగుల భద్రత, పదోన్నతులు, సేవా నిబంధనల సరళీకరణ, వృత్తిపరమైన శిక్షణా అవకాశాలు, క్రీడా మౌలిక సదుపాయాల అభివృద్ధిని మంత్రికి వినిపించారు. మంత్రి సత్యకుమార్ ప్రతిపాదనలపై సానుకూలంగా స్పందిస్తూ, ఉద్యోగుల సంక్షేమం పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా కట్టుబడి ఉన్నాయని తెలిపారు. లేవనెత్తిన ప్రతి అంశాన్ని పరిశీలించి, సంబంధిత శాఖలకు తగిన ఆదేశాలు ఇవ్వడం ద్వారా వీటి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సమావేశం అనంతరం వెంకటేశ్వర్లు మీడియాతో మాట్లాడుతూ.. మంత్రి స్పందన మాకు ఆశాజనకంగా ఉందన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల పట్ల వారి నిబద్ధత స్పష్టంగా కనిపిస్తోంది. మా ప్రతిపాదనలు త్వరలోనే అమలవుతాయని నమ్మకముంది అని తెలిపారు.

## పివికెకే ఐటిలో ప్రాంగణ నియామకాలు

**అనంతపురం, మే 7 ప్రభాతవార్త బ్యూరో**

అనంతపురంలోని ప్రముఖ విద్యాసంస్థ పివికెకె ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో దేశవ్యాప్తంగా గుర్తింపు పొందిన ఐటీ కంపెనీ వర్చూసా సంస్థ కార్యాలయాల కోసం ప్రత్యేకంగా ఆఫ్ క్యాంపస్ రిక్రూట్మెంట్ డ్రైవ్ ఈ నెల 12న (సోమవారం) ఎపిఐటి(ఆంధ్రప్రదేశ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ అకాడమీ) ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా. బండి రమేష్ బాబు తెలిపారు. ఈ రిక్రూట్మెంట్ డ్రైవ్ ద్వారా 2024-2025 సంవత్సరాల్లో పట్టభద్రులయ్యే బి.టెక్, ఏదైనా డిగ్రీ, ఎంసిఎ, ఎంబిఏ విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నారు. ఎంపికైన అభ్యర్థులు కెపిఓ అనలిస్ట్ హోదాలో విధులు నిర్వహించనుండగా, వార్షిక వేతనం రూ.3 లక్షల వరకు ఉండనుందని నిర్వాహకులు పేర్కొన్నారు. ఉద్యోగ స్థానం వర్క్ ఫ్రం హోమ్ అయినప్పటికీ, బేస్ లొకేషన్ హైదరాబాద్ అని పేర్కొన్నారు. ఉద్యోగ నియామక ప్రక్రియలో భాగంగా, ముందుగా కంపెనీ ప్రతినిధులు ప్రీప్లేస్మెంట్ టాక్ నిర్వహించనుండగా, ఆ తరువాత వ్యక్తిగత ఇంటర్వ్యూ, వర్సంట్ టెస్ట్, హెచ్ఆర్ ఇంటర్వ్యూ వంటి దశల ద్వారా అభ్యర్థులను ఎంపిక చేయనున్నారని డీన్ ఆఫ్ ప్లేస్మెంట్స్ డా.భాను కిరణ్ సూచించారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని, వారికి కెరీర్ పరంగా ఇది మంచి ఆరంభంగా నిలుస్తుందని కళాశాల చైర్మన్ డా.పల్లె కిషోర్ పేర్కొన్నారు.

## చంద్రబాబు హయాంలో శంకు స్థాపనలకే హంద్రీనీవా పరిమితం

- కృష్ణజలాలు అనంతకు వైఎస్ఆర్ చలవే
- టిడిపి నేతలు డూడూ బసవన్నల్లా కాక వాస్తవ పరిస్థితిని చంద్రబాబుకు వివరించండి
- వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి

**అనంతపురం సిటీ, మే 10 ప్రభాతవార్త**

చంద్రబాబునాయుడు పాలనలో హంద్రీనీవా ప్రాజెక్టు శంకు స్థాపనలకే పరిమితం అయింది తప్పా గంపెడు మట్టి ఎత్తిన పాపాన పోలేదని వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి విమర్శించారు. జిల్లా వైసిపి కార్యాలయంలో శనివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ..జిల్లా పర్యటనలో చంద్రబాబునాయుడు హంద్రీనీవా విషయంలో అపద్దాలు చెప్పి చరిత్రను వక్రీకరించే ప్రయత్నం చేశారని, చరిత్ర చెరిపేస్తే చెరిగి పోదని గుర్తుంచుకోవాలన్నారు. కృష్ణ జలాల కోసం దశాబ్దాలుగా పెద్ద ఎత్తున అనేక మంది, అనేక పార్టీలు పోరాటాల ఫలితంగా హంద్రీవా ప్రాజెక్టు రూపకల్పన జరిగిందన్నారు. అయితే 1983లో ఎన్టీఆర్ ఒడిసి వద్ద, 1996లో ఉరవకొండలో చంద్రబాబునాయుడు, తిరిగి 1999లో ఆత్మకూరు వద్ద చంద్రబాబునాయుడు శంకుస్థాపనలు చేశారన్నారు. మూడు సార్లు టిడిపి హయాంలో శంకుస్థాపనలకే పరిమితం అయ్యారు తప్పా గంప మట్టి కూడా తీయలేదన్నారు. 2004లో వైఎస్ఆర్ సీఎంఅయ్యాక, 2005లోఉరవకొండలో 40 టీఎంసీల సామర్థ్యంతో హంద్రీనీవాకు శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించారన్నారు. మాల్యాల నుంచి 12 పంపుల ద్వారా జీడిపల్లికి మొదటి దశలో జీడిపల్లి నుంచి పుంగనూరు వరకు 2వ దశ పనులు చేపట్టి, 6.2 లక్షల ఎకరాలకు సాగునీరు అందించే దిశగా పనులు చేపట్టారన్నారు. వైఎస్ఆర్ హయాంలోనే హంద్రీనీవాకు దాదాపు రూ.5వేలకోట్లు ఖర్చు చేశారన్నారు. 2012 నవంబర్ 18న అప్పటి సిఎం క ఇరణ్‌కుమార్‌రెడ్డి మాల్యాలను హంద్రీనీవా ద్వారా కృష్ణ జలాలను విడుదల చేస్తే, తమతోపాటు అప్పటి మంత్రి రఘువీరారెడ్డి నీటి వెంట పాదయాత్ర చేసి 2012 నవంబర్ 29న జీడిపల్లికి నీరు తెచ్చామని ఎమ్మెల్యే హోదాలో పయ్యావుల కేశవ్ అధ్యక్షతన సమావేశాన్ని ఏర్పాటు చేయడంజరిగిందన్నారు. వాస్తవాన్ని మరుగున పరిచేలా చంద్రబాబునాయుడు అంతా తానే చేసినట్లు చెప్పుకోవడం విడ్డూరంగాఉందన్నారు. అదే విధంగా ముఖ్యమంత్రి హోదాలో వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అనంతపురంలో కంటి వెలుగు కార్యక్రమానికి హాజరైతే 6,300 క్యూసెక్కులకు హంద్రీనీవాను పెంచాలని, తాను సీఎం దృష్టికి తీసుకెళ్తే జీవో కూడా విడుదల చేసి రూ.4647 కోట్లతో పనులు చేపట్టేందుకు టెండర్లు కూడా పూర్తయ్యాయన్నారు. 2024లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ టెండర్లను రద్దు చేసి, 3850 క్యూసెక్కులకే పరిమితం చేసి విస్తరణ పనులు చేపడుతున్నారన్నారు. ఎన్నికల సమయంలో 10వేలక్యూసెక్కులతో హంద్రీనీవాను విస్తరిస్తామని హామీ ఇచ్చిన చంద్రబాబునాయుడు నేడు 3850 క్యూసెక్కులకు పరిమితం చేయడం వల్ల భవిష్యత్తులో అదనంగా నీరు తెచ్చుకోవాలంటే తీసుకోలేని పరిస్థితికి తీసుకెళ్లి ఈ ప్రాంత ప్రజలకు అన్యాయం చేస్తున్నారని విమర్శించారు. ఇప్పటికైనా చంద్రబాబునాయుడు లైనింగ్ పనులను రద్దు చేసి 10వేల క్యూసెక్కులకు హంద్రీనీవా సామర్థ్యాన్ని పెంచాలని ఆయన సూచించారు. సమావేశంలో వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఆలమూరు శ్రీనివాసరెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి చింతకుంట మధు, ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చామలూరు రాజగోపాల్ నాయకులు ఖాజా, అంజి తదితరులు పాల్గొన్నారు.

## కమణీయం...! చెన్నకేశవుడిరథోత్సవం...!

-పోటెత్తి తిలకించిన భక్తులు...! -హాజరైన మంత్రి సత్యకుమార్యాదవ్, పరిటాలశ్రీరామ్, చిలకంమధు.




**ధర్మవరం, మే 10(ప్రభాతవార్త)**

ధర్మవరం పట్టణం శనివారం చెన్నకేశవుడి గోవింద నామస్మరణతో పులికించింది. దీంతో శ్రీలక్ష్మీచెన్నకేశవ స్వామి రథోత్సవం కమనీయంగా సాగిం ది.పట్టుకేంద్రంలో శనివారం నిర్వహించిన శ్రీలక్ష్మీచెన్నకేశవస్వామి బ్రహ్మోత్సవాలను భక్తులు పెద్దఎత్తున తరలివచ్చారు. 11రోజులుగా జరిగే ఈ ఉత్సవాల్లో బాగంగా శనివారం ఉదయం 7గంటలకు మడుగుతేరు.సాయంత్రం 4గంటలకు బ్రహ్మరథోత్సవం, 6గంటలకు ధూళోత్సవాలను భక్తులు భక్తిశ్రద్దలతో నిర్వహించారు. ఈ మడుగుతేరు (రథోత్సవం)కు మంత్రిసత్యకుమార్యాదవ్,జనసే న రాష్ట్ర ప్రదానకార్యదర్శి చిలకం మధుసూధన్‌రెడ్డి, ఆలయ అడహక్కమిటిచైర్మన్ చెన్నంశెట్టి జగదీశ్, ఈఓ వెంకటేశ్వర్లు, తదితరులు ఈ ఉత్సవాలకు హాజరై రథాన్ని లాగి ప్రారంభించారు. అంతకు మునుపు స్వామివారిని పట్టణ ప్రముఖులు దర్శిం చుకుని పూజలు నిర్వహించారు. ఆలయం వద్ద నుండి చెన్నకేశవస్వామి, భూదేవి, శ్రీదేవి ఉత్సవవిగ్రహాలను గజవాహనంపై రథంవద్దకు తీసుకు వచ్చి అందులో ఉంచారు. అనంతరం వేలాది మంది భక్తులు రథోత్సవంవద్ద పూజలు నిర్వహించి ప్రసాదాలను అందుకున్నారు. సాయంత్రం 4గంటలకు బ్రహ్మరథోత్సవాన్ని లాగడానికి మొదలుపెట్టగానే ఆ ప్రాంతమంతా గోవిందనామస్మరణలతో మార్మోగింది.భక్తులు తరలిరావడంతోవారిని అదుపు చేయడానికి పోలీసులు ఇబ్బందులు పడ్డారు. ఈ బ్రహ్మోత్సవాన్ని తిలకించడానికి జిల్లా నలుమూలల నుండి భక్తులు తరలివచ్చారు.ఈ రథోత్సవంలో అన్నమయ్య సేవా మండలి అధ్యక్షుడు పొరాళ్ల పుల్లయ్య శిష్యబృందం, కళాశారులు సింగానిమేళం, పంచమవాయుద్యం,బృందం నాట్యంతో భక్తులను తన్మయత్వం చేశారు. రథోత్సవంలో పాల్గొన్న మంత్రి సత్యకుమార్ యాదవ్,పరిటాలశ్రీరామ్,చిలకం మధు : చెన్నకేశవస్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా శనివారం నిర్వహించిన రథోత్సవంలో మంత్రి సత్యకుమార్ యాదవ్,ధర్మవరం నియోజకవర్గటీడీపీ ఇన్చార్జ్ పరిటాలశ్రీరామ్, జనసేన రాష్ట్ర ప్రదానకార్యదర్శి చిలకం మధుసూదన్‌రెడ్డి, ఏపీసీడ్స్ రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్ కమతంకాటమయ్య తదితరులు స్వామివారి పూజలలో పాల్గొన్నారు. ఈ సందర్బంగా వారు రథం వద్దకు చేరుకుని స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించి ప్రత్యేకపూజలు చేయించారు. అనంతరం యుద్ధంలో సైనికులకు స్వామివారి ఆశీస్సులు ఉండాలని కోరారు.యుద్ధంలో భారతక్కు ఘన విజయం ప్రసాదించాలని చెన్నకేశవున్ని ప్రార్థిం చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షులు పరిశేసుధాకర్, చేనేత ప్రమ ఖులుటీడీపీ నాయకులు సంధారాఘవ, పణికుమార్, చింతలపల్లిమహేశౌచౌదరి, నాగూఖుస్సేన్, భీమనేని ప్రసాదానాయుడు, పురుషోత్తంగౌడ్, అంబటినసత్,చింతపులును పెద్దన్న,రాళ్లపల్లిషరీఫ్, కొత్తపేట ఆది, మాధవరెడ్డి, జింకాపురుషోత్తం, బొట్టుకిష్ట, అత్తరహీం, రావులచెరువు కుళ్లాయప్ప, అడ్రామహేశ్, తదితరులు పాల్గొన్నారు. పోలీసులభారీ బందోబస్తు : ధర్మవరం పట్టణంలో జరిగే అత్యంత ముఖ్యమైన ఉత్సవాల్లో శ్రీలక్ష్మీచెన్నకేశవస్వామి బ్రహ్మోత్సవాలు ప్రధానమైంది కావడంతో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటుచేశారు. దాదాపు ఈ ఉత్సవాలకు వేలాది మంది భక్తులు వచ్చితిలకించారు. భారీ ఎత్తున తరలివచ్చినా భక్తులకు ఎలాంటి అసౌకర్యం కల్గకుండా డీఎస్పీ హేమంత్ కుమార్ ఆధ్వర్యంలో వన్ సీఐ నాగేంద్రప్రసాద్ బందోబస్తు నిర్వహించారు.

## అమరవీరుడు మురళీనాయక్ అంత్యక్రియల్లో పాల్గొననున్న ఉపముఖ్యమంత్రి,మంత్రులు ప్రముఖులు

**శ్రీసత్యసాయిజిల్లా, మే 10, ప్రభాతవార్త ప్రతినిధి:**

పాకిస్తాన్‌తో జరుగుతున్న యుద్ధంలో అమరుడైన మురళీనాయక్ అంత్యక్రియల్లో పాల్గొనేందుకు ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్‌తో పాటు పలువురు మంత్రులు ప్రముఖులు పాల్గొననున్నారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆదివారం ఉదయం 07:25 గంటలకు గన్నవరం విమానాశ్రయం నుండి ప్రత్యేక విమానంలో బయలుదేరి 08:30 గంటలకు శ్రీసత్యసాయి విమానాశ్రయంకు చేరుకోనున్నారు. అక్కడి నుండి 08:35 గంటలకు బయలుదేరి 09:25 గంటలకు గోరంట్ల మండలం కల్లితాండా గ్రామానికి చేరుకుంటారు. అక్కడ అమరవీరుడు మురళీనాయక్ పార్థివదేహానికి నివాళులర్పించి, ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించనున్నారు. అనంతరం ఉదయం 10:00 గంటలకు అక్కడి నుండి బయలుదేరి 10:55 గంటలకు శ్రీసత్యసాయి విమానాశ్రయం చేరుకొని, 11 గంటలకు ప్రత్యేక విమానంలో బేగంపేట విమానాశ్రంకు బయలుదేరి వెళ్ళనున్నారు. అలాగే రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వంగలపూడి అనిత శనివారం రాత్రి గన్నవరం విమానాశ్రయం నుండి బయలుదేరి బెంగుళూరులో యలహంక విమానాశ్రయంకు చేరుకొని అక్కడి నుండి రాత్రి 12:00 గంటలకు చిలమత్తూరులో రెక్సా అకాడమీలో బసచేయనున్నారు. అనంతరం ఉదయం 07:45 గంటలకు రోడ్డు మార్గం గుండా అక్కడి నుండి బయలుదేరి 08:15 గంటలకు కల్లి తాండా గ్రామానికి చేరుకుంటారు. అక్కడ అమరవీరుడు మురళీనాయక్ పార్థివ దేహానికి నివాళులర్పించి మధ్యాహ్నం 01:00 గంట వరకు అక్కడే అంత్యక్రియల్లో పాల్గొననున్నారు. మధ్యాహ్నం 01:00 గంటలకు రోడ్డు మార్గం గుండా బయలుదేరి 01:30 గంటలకు రక్షా అకాడమీకి చేరుకోనున్నారు. అక్కడ భోజనాలు చేసి విశ్రాంతి తీసుకొని మధ్యాహ్నం 03:30 గంటలకు బెంగుళూరులోని కెంపేగౌడ విమానాశ్రాయానికి బయలుదేరి వెళ్ళనున్నారు. మహారాష్ట్ర ఉపముఖ్యమంత్రి ఉదయ్‌సమంత్ ముంబాయి విమానాశ్రయం నుండి ప్రత్యేక విమానంలో ఉదయం 10:00 గంటలకు బయలుదేరి మధ్యాహ్నం 12 గంటలకు శ్రీసత్యసాయివిమానాశ్రయంచేరుకోనున్నారు. 12:30 గంటలకు కల్లితాండా చేరుకొని అమరవీరుడు మురళీనాయక్ పార్థివ దేహానికి నివాళులర్పించి ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించనున్నారు. అనంరతం 01:00గంటలకు పుట్టపర్తి విమానాశ్రయం చేరుకొని 01:30 గంటలకు ఇక్కడి నుండి బయలుదేరి వెళ్ళనున్నారు. అదే విధంగా రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ ఆదివారం ఉదయం హైదరాబాద్‌లోని బేగంపేట విమానాశ్రయం నుండి ఉదయం 06:30 గంటలకు బయలుదేరి 07:30 గంటలకు శ్రీసత్యసాయి విమానాశ్రయం చేరుకుంటారు. అక్కడి నుండి రోడ్డు మార్గం గుండా 08:15 గంటలకు కల్లితాండా చేరుకొని మధ్యాహ్నం 01:00 గంట వరకు అంత్యక్రియల్లో పాల్గొననున్నారు. మధ్యాహ్నం 01:30 గంటలకు బయలుదేరి 02:15 పుట్టపర్తి విమానాశ్రయం నుండి బయలుదేరి విజయవాడ విమానాశ్రయంకు బయలుదేరనున్నారు.

## పెన్నహోబిళ క్షేత్రంలో వైభవంగా 'ధ్వజారోహణం'

- లక్ష్మినరసింహస్వామి, ఉద్భవలక్ష్మి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు
- రాత్రి భక్తిశ్రద్ధలతో కొనసాగిన లక్ష్మినరసింహుని ప్రాకారోత్సవం

**ఉరవకొండ, మే 10 ప్రభాతవార్త**


ధ్వజారోహణ పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

మండల పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నహోబిళంలో వెలసిన ప్రసిద్ధ లక్ష్మినరసింహస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా స్వస్తిశ్రీ విశ్వావసునామ సంవత్సరం శుద్ధ త్రయోదశి శనివారం ఆలయంలో 'ధ్వజారోహణ' కార్యక్రమం భక్తిశ్రద్ధలతో కొనసాగింది. ప్రధాన ఆలయం ముందుగల ధ్వజస్తంభానికి సాంప్రదాయం ప్రకారం ప్రత్యేక పూజలు నిర్వహించి ధ్వజారోహణం గావించారు. అనంతరం లక్ష్మినరసింహస్వామివారి మూలవిరాట్‌కు, కొండ క్రింద వెలసిన ఉద్భవలక్ష్మి అమ్మవారి మూలవిరాట్‌లకు ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఉదయం స్వామివారి మూలవిరాట్‌కు మహాభిషేకం, అలంకరణ జరుగగా బలిహరణ, మంగళహారతి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణ అధికారి సాకే రమేష్‌బాబు అర్చకులు ఎ.ఎన్.ద్వారకానాధచార్యులు, యం.బాలాజీచార్, గుండుస్వామి, వాసుస్వామి, పెద్దముష్టూరుకు చెందిన ఉత్సవ ఉభయ దాతలు తదితరులు పాల్గొన్నారు.

**ముక్కోటి దేవతలకు ఆహ్వానం పలుకడమే ధ్వజారోహణం:**

నారసింహుని ఆలయంలో ధ్వజారోహణ కార్యక్రమానికి ఎంతో ప్రాధాన్యత ఉందని చెబుతారు. ప్రతి దేశానికి ఒక జెండా ఎలా వుంటుందో అదే తరహాలో స్వామివారికి ఒక పతాకం ఉందని దాన్ని గరుడ ధ్వజం అంటారు. గరుడుకి ఒక విశిష్టమైన శక్తి ఉందని అన్ని లోకాలకు తిరిగి శ్రీవారి బ్రహ్మోత్సవాలు జరుగుతున్నాయని చెబుతాడని అందుకు గరుడ స్వామివారి ఆదేశాల మేరకు అష్ట దిక్పాలకులు, ముక్కోటి దేవతలను ఆహ్వానించగా వారు ఉత్సవాలకు తరలివస్తారు. ధ్వజారోహణ ప్రసాదం తింటే పిల్లలులేని వారికి సంతాన ప్రాప్తి కలుగుతుంది. బ్రహ్మోత్సవాలు జరిగే రోజుల్లో దేవాలయంకు వచ్చేవారందరూ సమానమేనని ఎవ్వరికీ పూర్ణకుంభ స్వాగతం ఉండదు.

**నేత్రపర్వంగా లక్ష్మినరసింహుని ప్రాకారోత్సవం:**

ఆలయ సాంప్రదాయం ప్రకారం శనివారం రాత్రి లక్ష్మినరసింహస్వామి ప్రాకారోత్సవం వైభవంగా జరిగింది. ప్రత్యేకంగా అలంకరించిన శ్రీదేవి, భూదేవి సమేత నృసింహుని ఉత్సవమూర్తులను శోభాయమానంగా తీర్చిదిద్దిన పల్లకీలో కొలువుదీర్చి మేళతాళాల మధ్య ఉత్సవం నిర్వహించారు. మండలంతోపాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి పెద్దఎత్తున తరలివచ్చిన భక్తులు స్వామివారిని దర్శించుకొని శ్రీవారికి ప్రీతిపాత్రమైన ఆకు పూజలు నిర్వహించగా ఆలయ సాంప్రదాయం ప్రకారం మధ్యాన్నం అన్నదాన కార్యక్రమం కొనసాగింది. ఉత్సవ ఉభయ దాతలు తదితరులు పాల్గొన్నారు.